




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 195 | ది.6-10-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం.. గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

# టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం..

- భక్తుల మనోభీష్టం మేరకు అత్యుత్తమ సేవలందిస్తాం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించిన సీఎం








**తిరుమల,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని...భక్తుల అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను శనివారం సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... "వకుళా మాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చు. వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశాం. శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. ముడిసరుకుల నుండి ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు...దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది.' అని అన్నారు.

**భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు..** 'టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం...రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. గ్రీనరీ ప్రస్తుతం 72 శాతం ఉంది...దీన్ని 90 శాతానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. బయో డైవర్సిటీకి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. భక్తులకు దివ్య క్షేత్రంగా తిరుమల ఎప్పుడూ ఉంటుంది. భక్తల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరున్ని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు...ఆ ఎకో సిస్టం కాపాడతాం. ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది...ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు,మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత స్ట్రీమ్ లైన్ చేస్తాం. క్యూ మేనేజ్ మెంట్ కూడా సరిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు." అని సీఎం అన్నారు.

# ముఖ్యమంత్రి ధార్మికతతో ఏ.పి.టి.డి.సి.ను ప్రగతి పథంలో నడిపిస్తా : చైర్మన్ నూకసాని బాలాజీ

- ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డా. నూకసాని బాలాజీ
- అధికార, అనాధికార ప్రముఖులు,వేలాది మంది నూకసాని అభిమానులతో కోలాహలంగా ఆటోనగర్ ప్రాంతం







**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక ఆటోనగర్ నందు గల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ( ఏ.పి.టి.డి.సి) ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా డా. నూకసాని బాలాజీ వేద పండితుల ఆశీర్వచనాలతో ఉదయం 10 గంటల 50 నిమిషాలకు పండుగ వాతావరణం మధ్య బాధ్యతలు స్వీకరించారు. విద్యాధికుడు, సౌమ్యుడి గా పేరున్న డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకాశం జిల్లా అధికార తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కావడం, జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగి వుండి ఆయనకున్న కలుపుగోలుతనం, స్నేహశీలత వల్ల రాష్ట్రం నలుమూలల నుండి అసంఖ్యాకంగా ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు విచ్చేయడంతో డాక్టర్ నూకసాని బాలాజీ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణం మధ్య అత్యంత కోలాహలంగా జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి దార్శనికత ఎంత గొప్పదో తనకు తెలుసునని, ఆ బాటలో పయనించి "ఏపీటీడీసీ"ని ప్రగతి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన పిదప ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్ చైర్మన్ కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజా ప్రతినిధులు, ప్రముఖులలో ముఖ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఆమదాలవలస ఎమ్మెల్యేలు కూన రవికుమార్ ,గద్దె రామ్మోహన్ రావు, యార్లగడ్డ వెంకట్రావు, తేనేటి కృష్ణ ప్రసాద్ గారు బాపట్ల ఎంపీ,బుర్ల ఆంజనేయులు, ఎరపతినేని శ్రీనివాసరావు, వేగేసిన నరేంద్ర వర్మ,దామచర్ల జనార్ధన్, ముత్తుమల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, బిఎన్ విజయ్ కుమార్,ఏలూరు సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరావు, మద్దులూరు మాలకొండయ్య,ఎం.ఎల్. సి.లు పర్చూర్ అశోక్ బాబు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, దువ్వాడ రామారావు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మంతిని రామరాజు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరు ఎలక్షన్ బాబు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు గారు, గోరంట్ల రవికుమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు కేశన కేశవరావు, ఏపీఐఐసీ చైర్మన్ మంత్రి రామరాజు, గుణపాఠి దీపక్ రెడ్డి (ఎస్.ఈ.ఈ.డి), ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల రక్షణ చట్టం చైర్మన్ పీతల సుజాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటేరియట్ నాయకులు బత్తుల అప్పారావు, అఖిలభారతీయ యాదవ మహాసభ అధ్యక్షులు లాకా వెంగల్ రావు యాదవ్, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్, అడ్వకేట్ కే.ఎన్. రాజా యాదవ్, బీసీ నాయకులు డి. సుందర రావు, తోట శివరాం ప్రసాద్, నారు బోయిన శ్రీనివాసులు, అలా వీరు యాదవ్, బాలాజీ యాదవ్, భాస్కర్, మద్దెల గురుమూర్తి తాడిబొయిన చంద్రశేఖర్ యాదవ్, ప్రకాశం, గుంటూరు కృష్ణాజిల్లాల నాయకులు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని నూకసాని బాలాజీ ని అభినందనలతో ముంచెత్తారు.

# కూటమి ప్రభుత్వంలో 203 సంస్థలకు ఏపీఐఐసీ భూ కేటాయింపులు శుభపరిణామం : హోం మంత్రి అనిత

- భూ కేటాయింపుల ద్వారా రూ.2,350 కోట్ల పెట్టుబడులు, 4,300 మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీఐఐసీ, మారిటైం బోర్డు నూతన చైర్మన్లను అభినందించిన హోంమంత్రి అనిత
- బాధ్యతలను స్వీకరించిన మంతెన రామరాజు, దామచర్ల సత్యలను సత్కరించిన హోం మంత్రి
- పోర్టుల అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విరివిగా ఉద్యోగాలివ్వాలన్న హోంమంత్రి అనిత





**అమరావతి, అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ జిల్లాల పారిశ్రామిక పార్కుల్లో 203 సంస్థలకు ఏపీఐఐసీ భూములను కేటాయించడం శుభపరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. భూముల కేటాయింపులు జరిగిన పరిశ్రమల ద్వారా రూ.2,349.86 కోట్ల పెట్టుబడులు, 4,300 మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మంతెన రాంబాబు (రామ)రాజును హోంమంత్రి అనిత అభినందించారు. మారిటైం బోర్డు కార్యాలయ సమీపంలోని రాయల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఏపీఎంబీ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) ప్రమాణస్వీకార కార్యక్రమానికి సైతం ఆమె హాజరయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏపీఐఐసీ, ఏపీ మారిటైం బోర్డు నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా హోం మంత్రి వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పరిశ్రమల ఏర్పాటు, పోర్టుల అభివృద్ధితో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందించాలని హోం మంత్రి అనిత ఆకాంక్షించారు.

# ఆర్టీసీకి పునర్ వైభవం తీసుకొస్తాం

- ఆర్టీసీని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తాం
- ఆర్టీసీ వ్యాపార సంస్థ కాదు.. ప్రజా సంస్థ
- కార్గో సర్వీస్ ను మరింత విస్తరించి.. ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తా
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు





**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గా కొనకళ్ళ నారాయణరావు ఆర్టీసీ హౌస్ లో అధికారుల సమక్షంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలను సురక్షితంగా, సౌలభ్యంగా గమ్యాలకు చేర్చే సాధనం ఏపీఎస్ఆర్టీసీ అని అన్నారు. ఆర్టీసీకి నష్టం వచ్చినా, ప్రజలపై టికెట్ భారం వేయకుండా ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు.. పేదవారికి, మధ్య తరగతి వారికి ఆర్టీసీని అందుబాటులో ఉంచుతూ సౌకర్యవంతంగా, సౌలభ్యంగా ప్రయాణించేలా అన్నిచర్యలు ఆర్టీసీ తీసుకుంటుందన్నారు. ఇతర సంస్థలతో పోల్చుకుంటే యాక్సిడెంట్లు లేకుండా 99 శాతం బస్సులను ప్రజలకు సౌకర్యవంతంగా నడుపుతూ, ఏ రకమైన ఇబ్బందులు వచ్చినా వెంటనే దాన్ని సరిచేసుకుని ప్రజలకు సేవలు అందించటంలో ఆర్టీసీ ముందుందన్నారు. ఆర్టీసీ లో కార్గోను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం సాయంతో ఎలక్ట్రానిక్ బస్సులను కొనుగోలు చేస్తామన్నారు. చార్జింగ్ సౌకర్యాల కోసం అనేక చోట్ల చార్జింగ్ యూనిట్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదాయం పెంచుతామన్నారు. ఎలక్ట్రానిక్ భస్సులను ప్రవేశపెట్లడం వల్ల ఆర్టీసీలో చాలా వరకు ఖర్చును తగ్గించ వచ్చున్నారు. ఆర్టీసీకి ప్రయాణికులు ఎంత ముఖ్యమో, సంస్థలో పనిచేసే కార్మికులు శ్రేయస్సు కూడా అంతే ముఖ్యమన్నారు. ఆర్టీసీ లో కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షుడిగా చాలా సంవత్సరాలుగా ఉన్నానన్నారు. కార్మికుల, ఉద్యోగుల సమస్యలు అన్నీ నాకు తెలుసన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ కలవక ముందు ఉద్యోగులకు ఆరోగ్యం విష యంలో ఆర్టీసీ పూర్తిగా బాధ్యత తీసుకుని వైద్యం చేయించేదని. ప్రభుత్వంలో కలిశాక వారికి ఆరోగ్యం కల్పించే విషయంలో ఉద్యోగుల కు అనేక సమస్యలు ఉన్నాయని, అధికారులతో అధ్యయనం చేసిన తరు వాత వాటిపై దృష్టి పెట్టి న్యాయం చేస్తానన్నారు. సంస్థ నడవటానికి కా ర్మికుల, ప్రయాణికుల శ్రేయస్సు ముఖ్యమన్నారు. భవిష్యత్ లో ఆర్టీసీని ఆర్థికంగా భలోపేతం చేస్తామన్నారు. ప్రయాణించే ప్రయాణికులకు గాని సంస్థలో పనిచేసే కార్మికులకు గాని తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపైన గురుతరమైన పెద్ద బాధ్యతను అప్పజెప్పారని, దాన్ని తప్పకుండా నెరువేరుస్తానన్నారు. రాజకీయంగా ముఖ్యమంత్రి ఒకరోజు ఆలస్యమైనా నమ్మిన వారికి న్యాయం చేస్తారనన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన వారిలో మంత్రులు కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, శాసనసభ్యులు వెనిగళ్ళ రాము, యార్లగడ్డ వెంకట్రావు, దూళిపాళ్ల నరేంద్ర, నరేంద్ర వర్మ, కృష్ణా జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రోండి కృష్ణ యాదవ్, హీరో సుమన్, నాగుల్ మీరా, అడ్వకేట్ రామకృష్ణ ప్రసాద్, ఆర్టీసీ అధికారులు బ్రహ్మానంద రెడ్డి, చంద్రశేఖర్, రవివర్మ, ఎంవై దానం, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా ఖర్చులతో కలిపిన వ్యయాన్ని చూపుతూ ఇసుక ధరలపై అసత్య ప్రచారం

- తూర్పు గోదావరి జిల్లాలో గత ప్రభుత్వంతో పోల్చితే మెట్రిక్ టన్నుకు రూ.260 తగ్గింపుకే ఇసుక
- ఉచిత ఇసుకు విధానం అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఉచిత ఇసుక విధానానికి వ్యతిరేకంగా వాస్తవాలను కప్పిపుచ్చుతూ సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, తప్పుడు ప్రచారాన్ని అవకాశం కల్పించే విధంగా ఒక ఇసుక వే బిల్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుందని, ఇది పూర్తిగా వాస్తవాలను తప్పుదారి పట్టించటమేనన్నారు. తూర్పుగోదావరిలోని డి-సిల్టేషన్ సప్లై పాయింట్ నుండి పనసపాడు 60 కి.మీ దూరం కాగా, వినియోగదారునికి 20 మెట్రిక్ టన్నుల రవాణా ఖర్చు రూ 9,276తో కలిపి, మొత్తం ?16,640గా ఉందన్నారు. నిజానికి రవాణా ఖర్చులు రూ. 9,276 తీసివేసిన తర్వాత, మొత్తం నిర్వహణ వ్యయం, చట్టబద్ధమైన పన్నులు, జిఎస్టి ఇసుక కోసం వ్యయం చేసింది కేవలం మెట్రిక్ టన్నుకు రూ. 366 మాత్రమే నన్నారు. గతంలో ఇదే కేంద్రం వద్ద మెట్రిక్ టన్నుకు రూ.625 వసూలు చేయగా, ప్రస్తుతం రూ. 260 తగ్గించి ప్రజలకు చౌకగా అందిస్తున్నామని ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అదనపు ఖర్చులు వసూలు చేయటం లేదని, రవాణా ధరలు రాష్ట్రమంతటా ఏక రీతిగా నిర్ణయించబడ్డాయన్నారు. ధరల హెచ్చుతగ్గులు, రవాణాదారుల దోపిడీ లేకుండా ఉండేలా రేట్లు నియంత్రించ బడ్డాయ న్నారు. ఇసుక రవాణా కోసం వినియోగదారులు వారి స్వంత వాహనాలను ఎంచుకోవటం లేదా నిర్ణీత రేటుతో ప్రభుత్వం అందించిన రవాణాను వినియోగించుకోవటం చేయవచ్చున్నారు. ఇసుక కార్యకలాపాలన్నీ మాన్యువల్ వే బిల్లుల ద్వారా గతంలో నిర్వహించబడగా, ఎంత ఇసుకను

- 7లో

# తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో కాకా కు ఘన నివాళి



**హైదరాబాద్,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** దివంగత మహానేత, మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి ( కాకా) గ జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన సభ వ్యవహారాల శాఖామంత్రి శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీలు ఎమ్ యస్ ప్రభాకర్ రావు, కోదండరాం , జీవన్ రెడ్డి , దండే విట్టల్ ,రఘోత్తమ్ రెడ్డి , ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ , గడ్డం వినోద్ , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి , లేజిస్లేచర్ సెక్రెటరీ డా" నరసింహా చార్యులు, ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన నేత గడ్డం వెంకటస్వామి గారన్నారు , ఆయన కార్యకర్త స్థాయి నుండి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఎప్పుడు కలిసిన పేద ప్రజల సమస్యల గురించి చర్చించేవారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఆయన గుర్తుచేశారు. ఆయన వారసులుగా వివేక్ , వినోద్ గార్లు ఇద్దరు కూడా రాజకీయాల్లో రాణిస్తూ , పేద ప్రజల శ్రేయస్సు కొరకు అనేక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ ఉద్యోగులు , తదితరులు కూడా పాల్గొన్నారు.

# జిల్లాలో ఈ క్రాప్ నూరు శాతం చేయాలి

● జిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశం





**పెడన,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** జిల్లాలో ఈ-క్రాప్ నూరు శాతం నమోదు చేసి ప్రభుత్వ పరంగా రైతు సంక్షేమ పథకాలు రైతులకు అందేలా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ శనివారం గూడూరు మండలం రామరాజుపాలెం గ్రామ పరిధిలో వ్యవసాయ శాఖ సిబ్బంది నమోదు చేసిన ఈ- క్రాప్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రామరాజుపాలెం గ్రామానికి చెందిన రైతు డొక్కు శివ శంకర వెంకటకృష్ణ లక్ష్మీ వరప్రసాద్ పొలంలో సాగు చేస్తున్న వరి పంట కలెక్టర్ పరిశీలించి, ఈ క్రాప్ యాప్ లో రైతు వివరాలు సర్వేనెంబర్ 9/3, ఖాతా నెంబర్ 89, ఎం టి యు 1262 వరి రకం య.1.10 విస్తీర్ణం తదితర వివరాలు పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఈ క్రాప్ నమోదు 99 శాతం, ఈ కేవైసీ 89% పూర్తి చేసినట్లు, నూరు శాతం నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు తాము పండించిన పంటలు ఈ క్రాప్ లో నమోదు చేసుకుని ఈ కేవైసీ చేయడం ద్వారా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందటానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి ఏ ఏ ఓ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల ర్యాండమైజేషన్ ప్రక్రియ రద్దు: జెసి నిషాంతి



**అమలాపురం,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందికరంగా మారిన రైసు మిల్లుల ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం రద్దు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టరు టీ నిషాంతి తెలిపారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ జి.వీర పాండియన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు మనజీర్ జిలానీ అమరావతి నుండి వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు జిల్లా పౌర సరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం అమలు చేయనున్న విధి విధానాలైన రైస్ మిల్లుల రిజిస్ట్రేషన్, తనిఖీ,వాహనా లకు జిపిఎస్ కో-ఆర్డినేట్స్ అమరిక,బ్యాంకు గ్యారంటీలు సేకరణ, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది నియామకం ఒకటి,రెండు దశలలో శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తేమ పరికరాల సమర్థత పరీక్షల నిర్వహణ తేమ శాతాన్ని బట్టి తరుగు ప్రక్రియలపై అవగాహన కల్పించారు.ఈసంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇకపై రైతులు సమీపంలోని తమకు నచ్చిన మిల్లులకే ధాన్యాన్ని తరలిం చుకునే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పిం చిందన్నారు.అందుకు అవసరమైన రవాణా వాహనాలు,గోనె సంచులను సమకూర్చడంతో పాటు ధాన్యం ఎగుమతి, దిగుమతులకు అయ్యే లేబర్ చార్జీలను కూడా చెల్లించాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో అపోహ లకు తావులేకుండా రైతుల బయో మెట్రిక్ ఆధారంగా ధాన్యాన్ని సేకరించాలని,ఆ ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసే వాహనాలను జీపీఎస్ పరికరాల ద్వారా పర్యవేక్షణతో పాటుగా లోడింగ్ అన్లోడిం గ్ లో కూడా జాప్యాలు నివా రణకై వీఆర్వో,వీఆర్ఏ లను క్లస్టర్ వారిగా నియమించా లని ఆదేశించారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ ఆలస్యం కాకుండా తగినంత మంది హమాలీలను నియమించు కోవాలన్నారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనకుండా పటిష్టమైన కార్యాచరణ పర్యవేక్షణ కొరకు మండల,డివిజన్ స్థాయి జిల్లా స్థాయిలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు నవంబర్ మొదటివారంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈలోపుగా సన్నద్ధత కార్యక్రమాలైన తేమ పరికరాల క్యాలిబ్రేషన్ పరీక్ష లు, అన్నిచోట్ల వేయింగ్ బ్రిడ్జి లు తనిఖీ చేయించాలన్నారు. ఈ వారంలో రైతు సేవాకేంద్రాల సిబ్బందికి మొదటి దశ శిక్షణ తరగతులను నిర్వహించాలని సూచించారు.ఈ నెలాఖరు లోపుగా రైస్ మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారంటీలను సేకరించాలని ఆమె ఆదేశించారు.ఈనెల 15వ తేదీ తదుపరి రెండవ దశ శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. ఈ లోపుగా ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన డమ్మీ పోర్టల్ పై టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ అసిస్టెంట్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. తహశీల్దార్లు మండల వ్యవసాయ అధికారులు సమన్వయంతో గత ఐదు సీజన్లలో మంచి పనితీరు కనబరిచిన సమర్థత కలిగిన సిబ్బందిని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నియమించాలని ఆమె స్పష్టం చేశారు. ఫార్మర్ రైతు మిల్లర్ల కమిటీలను కొనుగోలు అంశాలు పర్యవేక్షణ కొరకు నియమించాలని ఆమె సూచించారు.తేమ శాతం 17గా నమోదు అయితే క్వింటాల్ ధాన్యానికి తరుగు ఉండదని, తేమ శాతం 18గా ఉంటే ఒక కేజీ తరుగు,19 శాతం అయితే 2 కేజీల తరుగు, 20 శాతం ఉంటే మూడు కేజీల తరుగు,21శాతం ఉంటే 4కేజీల తరుగు, 22 శాతం లేదా ఆపైబడి ఉన్న ధాన్యానికి క్వింటాలుకు ఐదు కేజీలు తరుగుగా నిర్దేశించారన్నారు. చౌకధరల దుకాణాలకు సంబంధించి మొబైల్ డిస్పెన్సరీ యూనిట్లు పనితీరుపై తనిఖీ చేయాలని ఆమె డీఎస్ఓ ఉదయ భాస్కర్ ను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో పౌర సరఫరాల శాఖ సహాయ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా చైర్మన్ ప్రెసంగి బాధ్యతల స్వీకరణ





**కాకినాడ, అక్టోబరు 5 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో రిటైల్ దుకాణంలో కాకినాడ కోపరేటివ్ సహకార సంస్థకు చెందిన సూపర్ బజార్ రిటైల్ షోరూమ్ మరింత అభివృద్ధి పథంలో పయనించేలా పాలక మండలి దృష్టి సారించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) ఆకాంక్షించారు. సుమారు 60 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సూపర్ బజార్ దిన దిన అభివృద్ధి చెందిందని అదే విధానాన్ని కొనసాగించాలని వనమాడి కోరారు. శనివారం సూపర్ బజార్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. చైర్మన్ గా ప్రెసింగి ఆదినారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమాడి హాజరయ్యారు. వినియోగదారులకు మేలైన నిత్యవసర వస్తువులను అందించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వనమాడి చెప్పారు. సూపర్ బజార్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సహకార స్టోర్సో సూపర్ బజార్ ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో మరింతగా అభివృద్ధి చేస్తానని చెప్పారు.సూపర్ బజార్ వ్యాపార పెంచేందుకు ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖల టెండర్ల విధానంలో పాల్గొని నిత్యవసరాలు పంపేందుకు దక్కించుకునేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. రిటైల్ దుకాణం తరహాలో ఇంటింటికి సరుకులు తీసుకువెళ్లి అందించే విధానాన్ని ప్రవేశపెడతానన్నారు. సూపర్ బజార్ కాకినాడలో ఒక బ్రాండ్ మాదిరిగా తయారు చేస్తానని చైర్మన్ ఆదినారాయణ చెప్పారు.అనంతరం చైర్మన్ ఆదినారాయణను పలువురు పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో వి.శివాజీ గణేష్, నాయకులు గ్రంధి నారాయణరావు (బాబ్జి), బలసాడి రంగారావు, మల్లిపూడి వీరు,పైడా వెంకటనారాయణ, ఉంగరాలు బూరుబాబు, కొక్కిలిగడ్డ గంగరాజు, దుగ్గన బాబ్జి,ఎండి జవహర్ అలీ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, రాయుడు నాగేశ్వరరావు,సీనియర్ జర్నలిస్టు,జనసైనికుడు చినబాబు, అయినవిల్లి నారాయణ,బొడ్డు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పి గౌతమ్ రెడ్డిని గెలిపించుకుందాం

● తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్



**విస్సన్నపేట,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి గౌతమ్ రెడ్డిని గెలిపించుకుందామని తిరువూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క డిగ్రీ చేసిన వ్యక్తి ఓటును ఒడిసిపెట్టి జాబితాలో చేర్చుదామని అందరూ సంయుక్త గా పని చేద్దామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి గ్రామ సర్పంచ్ సాదు పాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావు సీనియర్ నాయకులు ఓలేటి దుర్గారావు భూక్యరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ కార్యాలయాలన్నీ శిథిలావస్థలో ఉన్నాయి

● నూతన భవనాలను నిర్మాణం చేయాలి ● ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం విజ్ఞప్తి



**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల విద్యాశాఖ అధికారి (పూర్వ ఎం ఆర్ సి లు) కార్యాలయాలన్నీ దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయని తక్షణమే వీటి స్థానంలో నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఆయన పాత్రికేయులకు తెలిపారు. గతంలో మండల వనరుల కేంద్రం (ఎమ్మార్సీలు) పేరుతో నిర్మాణమైన భవనాలన్నీ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఇందువలన పాడుబడిన భవనాల్లోనే తప్పనిసరి పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విధులు నిర్వహించడం చాలా ప్రమాదకరంగా ఉందన్నారు. వాస్తవానికి ఎంఈఓ కార్యాలయం ఒక కాంప్లెక్స్ మాదిరిగా నిర్మాణం చేయాల్సి ఉంటుందన్నారు. మండలంలోని ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్లు నిర్వహణ , జీతభత్యాల బిల్లులు తయారు చేయడం, శాఖా పరంగా అన్ని కార్యక్రమాలను ఎంఈఓ కార్యాలయం నుండే అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా విద్యాశాఖ పరంగా మండలంలో జరిగే పలు శిక్షణ కార్యక్రమాలు, ప్రధానోపాధ్యాయుల సమావేశాలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న స్టూడెంట్ కిట్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు తదితర సామగ్రి అంతా భద్రపరచి మరల వాటిని పాఠశాలలకు పంపించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఎంఈఓ భవనాలన్నీ దాదాపు మూడు దశాబ్దాల కిందట నిర్మాణం చేసినందున, ఇవన్నీ కూడా నేడు పునః నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. కావున ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని ప్రస్తుత విద్యా అవసరాలకు తగినట్లుగా నూతన నమూనాలో కాంప్లెక్స్ మాదిరిగా భవనాలనునిర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. కావున విద్యాశాఖ మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని తమ లేఖలో విజ్ఞప్తి చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రవి నాయక్ లు పేర్కొన్నారు.

# మా విధులకు ఆటంకం కలిగించ వద్దు..

● డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కు వివోఏ ల వినతి



**వీరులపాడు,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** మండలం లోని 16 మంది డ్వాక్రా వి.వో ఏ.లు ఈరోజు ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి లోని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ని కలిసి తమ యొక్క విధులలో ఆటంకం కలిగించవద్దని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీని ప్రాజెక్టు డైరెక్టర్ కి ఇవ్వటమైనది. అలాగే సోమవారం రోజు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారికి, సీఈఓ కి హైకోర్టు కాపీలు అందజేస్తామని తెలిపారు. వారికి న్యాయం చేయని పక్షంలో హైకోర్టులో కోర్టు ధిక్కారం కింద మరియొక పిటిషన్ దాఖలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది వరలక్ష్మి ఉన్నారు

# కార్మికులకు ఇ-శ్రం పోర్టల్ లో నమోదు చేయుట గురించి అవగాహన కార్యక్రమం



**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** కార్మికశాఖ విజయవాడ వారి అద్వర్యంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులను కార్మిక సంక్షేమ బోర్డు నందు చందా దారులుగా నమోదు చేయుట మరియు అసంఘటిత రంగంలో పని చేస్తున్నటువంటి భవన నిర్మాణ కార్మికులు, పారిశుధ్య కార్మికులు ఆశా కార్యకర్తలు, డొమెస్టిక్ వర్కర్స్, ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్ పరిధిలో లేని దుకాణములో పనిచేసే కార్మికులు మొదలగు వారిని ఇ-శ్రం పోర్టల్ లో నమోదు చేయుట గురించి అవగాహన కార్యక్రమాన్ని ఉప కార్మిక కమీషనర్, విజయవాడ కార్యాలయము నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు భవన మరియు ఇతర నిర్మాణకార్మికుల సంక్షేమ బోర్డుఅమలు చేయబోవు సంక్షేమ పథకాల గురించి అనగా ప్రసూతి సహాయం, సహజ మరణం, ప్రమాద మరణం, అంగ వైకల్య పరిహార పథకాల గురించి అవగాహన కల్పించడమైనది.అర్హత కలిగిన కార్మికులను ఇ-శ్రం పోర్టల్ నందు నమోదు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేయడమైనది మరియు భవన మరియు ఇతర నిర్మాణకార్మికుల సంక్షేమ బోర్డు నందు నమోదు చేయుట కొరకు నిర్మాణ కార్మికులకు దరఖాస్తులను అందచేయడమైనది.ఈ కార్యక్రమములో సహాయ కార్మిక అధికారులైనటువంటి బి.కిషోర్ కుమార్,పి.మహేశ్వర రెడ్డి, పి.శ్రీనివాసరావు,టి.రాజేష్, పి.రాంకుమార్ వారి సిబ్బంది, కార్మికులు మరియు వారి ప్రతినిధులు హాజరవడం జరిగినది.

# పెడన నియోజకవర్గం నుంచి ఐదువేల ఓటర్ల లక్ష్యం


● ప్రారంభమైన ఎమ్మెల్సీ ఎన్నికల సందడి



**పెడన,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** పెడన నియోజవర్గం నుంచి 5 వేలమంది గ్రాడ్యుయేట్లను వోటర్లు నమోదు చేసి గౌతమ్ రెడ్డి విజయానికి దోహదపడతామని వైసిపి పెడన నియోజకవర్గం ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. కృష్ణ గుంటూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న గౌతమ్ రెడ్డి శనివారం నాడు పెడన వచ్చిన సందర్భంగా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలనిద్దేశించి గౌతమ్ రెడ్డి రాము మాట్లాడారు. ఓట్లు నమోదు కోసం ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు 2021 నాటికి డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు ఓటర్లు చేరటానికి అర్హులని తెలిపారు. అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. బూరగడ్డ శ్రీ కుమార్ రాజులపాటి అచ్యుతరావు ఖాజా సంఘ మధు మైలా రత్నకుమారి కూనసాని తాతాజీ మలిశెట్టి రాజబాబు బండారు ఆనందప్రసాద్ బళ్ల గంగయ్య బండారు మల్లికార్జునరావు గరికపాటి రామానాయుడు కొండవీటి నాగబాబు వేముల సురేష్ బొడ్డు శ్యామలాదేవి గరికముక్కు చంద్రబాబు రహేతున్నీసా వన్నాం శ్రీలత బండారు చంద్రశేఖర్ మతీన్ ఖాన్ గొరిపర్తి రవి సుజ్ఞనం మహేష్ వెంకటరాజు జయేష్ కోమట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత బకాయిల విడుదలకు లోకేష్ కు వినతి

● నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరిన వేణు



**పెడన,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మంత్రివర్యులు జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కలిసి రెండో విడత నామినేటెడ్ పదవుల పంపిణీలో తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గతంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా 8 నెలల కాలంలో ఆదరణ - 2, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ,ఎన్టీఆర్ ఉన్నత విద్యాదరణ తో పాటు బీసీ అభ్యుదయ యోజన వంటి పథకాలను సక్రమంగా లబ్ధిదారులకు అందే విధంగా పని చేశానని లోకేష్ తెలిపారు. అలాగే బీసీ శాఖ అధికారులతో,కార్పొరేషన్ అధికారులతో,ఉద్యోగుల సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు నూజివీడు నియోజకవర్గ పరిశీలకుడు గా,చేనేత కులాల సాధికార కమిటీల సమన్వయకర్తగా రాష్ట్రంలో చేనేత వర్గం వున్న అన్ని ప్రాంతాల్లో పర్యటించి, కూటమికి అనుకూలంగా చేనేత కులాలను చైతన్య పరచడం జరిగిందని లోకేష్ గారికి తెలిపారు. అలాగే పెడన పట్టణ క్లస్టర్ ఇన్చార్జి గా పట్టణ పరిధిలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ సాధించడం జరిగిందని,పార్టీ అప్పచెప్పిన అన్ని భాధ్యత లను,కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది అని లోకేష్ తెలిపారు చేనేత పరిశ్రమకు గత వైసిపి ప్రభుత్వం రూ 120 కోట్లు బకాయిలు చెల్లించలేదని,ఫలితంగా సహకార సంఘాల పరిస్థితి దయనీయంగా మారిందని, చేనేత బకాయిలు కొంతమేర చెల్లించే విధంగా చూస్తే సహకార సంఘాలకు జీవం పోసినట్లు అవుతుందని తెలుపుతూ పలు చేనేత సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నారా లోకేష్ వేణుగోపాలరావు అందజేశారు లోకేష్ కలిసిన వారిలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షుడు చందన నారాయణరావు,శివాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బళ్ల ప్రసాద్ వున్నారు

# చదువుతోపాటు పరిశ్రమల పట్ల అవగాహన చేసుకోవాలి

● వికాస్ విద్యా సంస్థల అధినేత ఎన్ నర్సిరెడ్డి




**విస్సన్నపేట,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ విద్యా సంస్థలలో వికాస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఫ్రెషర్స్ డే పార్టీ విద్యార్థినీ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాలిటెక్నిక్ తో పాటు బీటెక్ కోర్స్ నేర్చుకునే ముందు పరిశ్రమల పట్ల కూడా అవగాహన అలవర్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె రమేష్ ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సీతారామరాజు, డాక్టర్ సుధీర్ రెడ్డి, వెంకట్, శ్రీనివాసరెడ్డి ఎన్ ఎస్ ఆర్ బిఈడి కళాశాలప్రిన్సిపాల్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు పెడనలో కాగిత ప్రజా దర్బార్



**పెడన,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** సోమవారం నాడు పెడన పార్టీ ఆఫీసులో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఉదయం 9 గంటల నుంచి ప్రజల సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పెడన మండలానికి మాత్రమేనని వివరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా ఈ దర్బార్లో పాల్గొంటారని వివరించారు

# 51 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అపూర్వ కలయిక

● 1973 కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల ఆనంద హేళ






**కాకినాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** 51 సంవత్సరాల తర్వాత ఆ విద్యార్థులు కలుసుకున్నారు. 1973 సంవత్సర కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు వివిధ హోదాల్లో సెటిల్ అయినా చిన్ననాటి మిత్రులంతా కలిసి హాయ్ హాయ్ అంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు ఆనందంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు ఇలా వివిధ హోదాలను మరిచి అందరం కలిసి ఉమ్మడిగా చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పంతో ముందుకు సాగారు. శనివారం నాడు కాకినాడ లోనే లైఫ్ లైన్ ఆసుపత్రిలో ఆసుపత్రి అధినేత వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే బాబ్జీ ఆధ్వర్యంలో ఈ అపూర్వక లేక జరిగింది. ఈ సందర్భంగా నలుగురు ఉపాధ్యాయులను సత్కరించగా 22 మంది విద్యార్థులను టీచర్లు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా చదువుకున్న పాఠశాల అభివృద్ధికి మన వంతుగా కృషి చేయాలని, మరోసారి విద్యార్థులంతా సమావేశమై కార్యచరణ రూపొందించి పాఠశాలను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు (మ్యాథ్స్ ), కామేశ్వరరావు (ఇంగ్లీష్), ఆంజనేయులు (డ్రిల్, ఇంగ్లీష్), వెంకటేశ్వరరావు ( డ్రాయింగ్) లను సత్కరించగా ఈ కార్యక్రమాన్ని వెలుగుబంట్ల గంగరాజు పెద్దింశెట్టి రాముడు మహాలక్ష్మి నున్న రామకృష్ణ పురుషోత్తం నిర్వహించగా పలువురు పూర్వపు విద్యార్థులు హాజరయ్యారు.

# బాపులపాడు పంచాయతీ కార్యదర్శి గా పదవీ బాధ్యతలు చేపట్టిన శేషపు పూర్ణేశ్వరి



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన బాపులపాడు గ్రామ పంచాయతీ ఇ.ఓ, గా శేషపు పూర్ణేశ్వరి పదవీ బాధ్యతలు స్వీకరించారు. తోట్లవల్లూరు మండలం గరికపర్రు నుండి ఆమె ఇక్కడికి బాపులపాడు కు వచ్చారు. గత మూడు సంవత్సరాలుగా బాపులపాడు ఇ ఓ గా పనిచేసిన సి వి ఎల్ ఎస్ ఆర్ వి ప్రసాద్ ను గన్నవరం మండలం కేసరపల్లి కి బదిలీ చేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన పూర్ణేశ్వరికి పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందజేశారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పనిచేసి బాపులపాడు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. దీనిలో రాజీ పడే ప్రశ్నే లేదన్నారు.

# సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ధృవపత్రాలు

● దసరా తర్వాత ఆరో బ్యాచ్ ప్రారంభిస్తాం



**నందిగామ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** సృజన ఫౌండేషన్ నందు 5వ బ్యాచ్ కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది మహిళలకు ధ్రవపత్రములు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సృజన ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఐదు బ్యాచులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని త్వరలో ఆరో బ్యాచ్ దసరా తర్వాత ప్రారంభిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు 73 82 15 0 66 6 గల నెంబర్ కు కానీ మరియు స్వయంగా వచ్చి ప్రవేశాలు పొందవచ్చని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ టీచర్స్ బి. కోమలి, కే. వీరజ పాల్గొన్నారు.

# కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట

■ శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 5 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే హఫీజ్ పేట్ ఫ్లై ఓవర్ నుండి మై హోమ్ జ్యువెల్ వెనుక గేట్ వరకు గల మంజీర రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు మరియు ఆర్ టీ సీ కాలనీ నుండి జాతీయ రహదారి వరకు మురళీధర్అసోసియేషన్ సీసీ రోడ్డు నిర్మాణం పనులకు డీసీ మోహన్ రెడ్డి,కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్ మరియు జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మంజీర రోడ్డు సమస్య కు నేటితో పరిష్కారం లభించింది అని హఫీజ్పేట్ డివిజన్ అభివృద్ధి కి బాటలు వేస్తూ శనివారం శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,నాడు 40 కోట్ల రూపాయల తో మంజీర మంచి నీటి పైప్ లైన్ పునరుద్ధరించడం జరిగినది అని,పాత పైప్ లైన్ వలన లీకేజ్ ల వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినయి అని, మంచి నీరు వృధా కావడం వలన పాత పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది అని, సుమారు 7 %ఖఎ% ల మేర పైప్ లైన్ మార్చడం జరిగినది అని ,పైప్ లైన్ పూర్తయిన తర్వాత ఇప్పుడు ప్రజల సౌకర్యార్థం 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, చుట్టూ పక్కల కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని,మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోాకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,శేరిలింగంపల్లి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పీఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగింది, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పీఏసి చైర్మన్ గాంధీ చెప్పారు.నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హఫీజ్ పేట్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాకా కార్మికుల పక్షపాతి!!

■ గరీబోడి గొంతుక వెంకటస్వామి ■ కాకా వెంకటస్వామికి భారతరత్న ప్రకటించాలి ■ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**కాకా కార్మికుల పక్షపాతి అని గరీబోడి గొంతుక అని కొనియాడారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ



మేరకు శనివారం కాక వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా గోదావరిఖని జీఎం కాలనీ మూల మలుపు వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా కాక వెంకటస్వామిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కాకా కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాకా పక్షపాతి అంటూ కొనియాడారు. వెంకటస్వామి కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పేదల కోసం వందల బస్తీలు కట్టించారని తెలిపారు. తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కాకా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసినటువంటి మహానేత అని అన్నారు. కాకా ఎక్కడ స్వామికి భారతరత్న ప్రకటించాలి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అనంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాకా జయంతి వేడుకలలో నగర మేయర్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాకా అభిమానులు పాల్గొన్నారు.

# సినీ నటులు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి కి ఎమ్మెల్యే గాంధీ ఘన నివాళి

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 5 (వార్తాప్రభ):**తెలుగు చలనచిత్ర ప్రముఖ సినీనటుడు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి మృతి చెందడంతో కె.పి.హెచ్.బి లోని వారి నివాసానికి వెళ్లి గాయత్రి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి,నివాళు లర్పించి,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి,వారి కుటుంబ సభ్యులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరామర్శించారు.



# వికాస్ కాలేజీలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో!!

■ సరికొత్త సొబగులు అద్దుకున్న పూల బతుకమ్మలు ■ అందంగా పేర్చి ఆడి పాడిన లెక్చరర్లు, విద్యార్థినులు ■ తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే ప్రకృతి పండుగ బతుకమ్మ ■ కళాశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్.నాగండ్ల జమున రవికుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే ప్రకృతి పండుగ బతుకమ్మ అని కొనియాడారు



గోదావరిఖని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్.నాగండ్ల జమున రవికుమార్. ఈ సందర్భంగా కళాశాలలో నాలుగవ రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వికాస్ కాలేజీలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అనే పాటతో మొదలైన వేడుకలు ఒక్కేసి పువ్వేసి చందమామ అనే జానపద గీతంతో ముగింపు కాబడ్డాయి. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు కళాశాల మహిళా లెక్చరర్లు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ.....తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడుతోందని అన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రకృతితో మమేకమైన మన తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగను మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రపంచ నలుమూలలలో మన తెలంగాణ ఖ్యాతిని చాటాలని తెలియజేశారు. వేడుకలలో కళాశాల లెక్చరర్లు, స్టూడెంట్స్, కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీతో టార్గెట్స్ మరింత సులభతరం!!

■ ఉత్పత్తి సాధనకై రక్షణ సూత్రాలు పాటించాలి ■ జీడికే 11ఇంక్లైన్ గనికి 3 ఎల్.హెచ్.డి. యంత్రాలు కేటాయింపు ■ సింగరేణి ఆర్జీవన్ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**అడ్వాన్స్డ్ టెక్నాలజీతో టార్గెట్స్ మరింత సులభతరం అవుతుంది అని అన్నారు సింగరేణి ఆర్జీవన్ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు శనివారం ఆర్జీవన్ ఏరియా పరిధిలోని జీడికే లెవెన్ ఇంక్లైన్ గనిలో మూడు ఎల్.హెచ్.డి.(లోడ్ హాల్ డంప్) యంత్రాలను ప్రారంభ కేటాయింపు చేసి ప్రత్యేక



పూజా కార్యక్రమాలను నిర్వహించారు జీ.ఎం. ఈ సందర్భంగా జీ.ఎం మీడియాతో మాట్లాడుతూ.... ప్రతి కార్మికుడు ఉత్పత్తి సాధనకై రక్షణ సూత్రాలు పాటిస్తూ సంస్థ మనుగడ కోసం లాభాల బాటలో పయనించడం కోసం విధులు నిర్వహించాలి అని సూచించారు. గని ఉపరితలంలోని పరిసరాలను, విశ్రాంత గదులను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనించడం కోసం,కార్మికుల శ్రేయస్సు కోసం విశిష్ట కృషి చేస్తున్న సంస్థ చైర్మన్ అండ్ డైరెక్టర్ బలరాం నాయక్ సేవలను జిఎం కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నత అధికారులు, కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రండి.... తరలి రండి...!!

■ నిరసన దీక్ష మీ కోసమే కార్మికులారా ■ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**రండి.... తరలి రండి... ఈనెల ఆరవ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చేపట్టబోయే సింగరేణి నిరసన దీక్షకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని 23 24 సంవత్సరంలో వచ్చిన నికర లాభంలో 33 శాతం లాభాల వాట పొందే విధంగా డిమాండ్ సాధించాలి అని పిలుపునిచ్చారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్. నిరసన దీక్ష మీ కోసమే కార్మికులారా అని తెలిపారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ సారథ్యంలో జరగబోయే దీక్షను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు చందర్.

# భక్తి శ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 5 (వార్తాప్రభ):**దసరా పండుగ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో జెపి నగర్ లో మండప నిర్వాహకులు చత్రపతి శివాజీ యూత్ సభ్యులు రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అమ్మవారి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత మండపాన్ని ఎంతో సుందరంగా అలంకరించామన్నారు. అమ్మవారిని ఎంతో అద్భుతంగా ప్రతిష్టాపన చేశామన్నారు.ఇంత అద్భుతంగా ప్రతిష్టాపన చేసి న దుర్గామాత దర్శనం కోసం కాలనీ ప్రజలే కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజ లు కూడా అమ్మవారి దర్శనానికి తరలివస్తున్నారు.గత 8 సంవత్సరాల నుండి దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.అందులో భాగంగా ప్రతి సంవత్సరం మండపాన్ని వివిధ రూపాలతో అలంకరించి, దుర్గా మాతను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. కమిటీ సభ్యులు తొమ్మిది రోజులు నిష్టగా దీక్షపూని, అమ్మవారికి పూజలు జరుపుతామన్నారు. అమ్మవారి దీవెనలతో ఇంత ఘనంగా పూజలు నిర్వహించడం మా అదృష్టమని చత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు,సాయి,శైలేష్,అశోక్,పర్వత్ యువకులు,స్థానికులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వం కోసం ఆసక్తి చూపుతున్న ప్రజలు!!

## ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై విశ్వాసం దేశవ్యాప్తంగా

## రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి



**పెద్దవల్లి/ రామగుండం: అక్టోబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**బిజెపి సభ్యత్వం కోసం ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు శనివారం నియోజకవర్గం పరిధిలోని రామారావు పల్లి, బసంత్ నగర్ గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.... సభ్యత్వ నమోదుకు వస్తున్న విశేష ఆదరణతో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై విశ్వాసం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది అని అన్నారు. రావు స్థానిక సంస్థగత ఎన్నికలలో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో పెను సంచలనం నమోదు చేయనున్నట్లు జోస్యం చెప్పారు సంధ్యారాణి.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా దెబ్బ తినడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది కి గురవుతున్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హనుమంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు...



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో నాలుగో రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చందమామ, వలలో, ఉయ్యాలో, అనే పాటలతో చప్పట్ల తాళాలతో బతుకమ్మను ఆడి పాడారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అలరించారు. ఈ కార్యక్రమంలో అందమైన బతుకమ్మను పేర్చిన వారికి కళాశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ప్రకృతి అంతా పచ్చదనంతో కూడుకున్న సమయంలో ఆ ప్రకృతిలో మనం మమేకం కావాలని ఈ బతుకమ్మ సంబరాల ఉద్దేశమని విద్యార్థులకు తెలిసేలా సాంప్రదాయ వేషాధారణతో వేడుకను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మలను విడిచి వీడ్కోలు పలికిన విద్యార్థులు తాము తెచ్చుకున్న సద్దుల్ని ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సి.హెచ్ గోవిందరెడ్డి, ఎన్. వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు ,కే .రామకృష్ణ, ఎన్.జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ మేనకాపాటిల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో......వికలాంగుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన "శ్రమశక్తి" అవార్డు గ్రహీత రవిసింగ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్" తెలుసుకొని ఒక మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని, అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## తిరుమల లడ్డూ.. ఆ జాబితాలోకేనా..!

తిరుమల శ్రీవారి పవిత్ర లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణలు గత 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఒక్క మన దేశంలోనే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తానికి ఇది .. సుప్రీంకోర్టుకు చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా సీబీఐ, ఏపీ పోలీసు, కేంద్ర ఆహార నాణ్యత పరిశీలన అథారిటీ నుంచి కూడా అధికారులను ఎంపిక చేసుకుని దర్యాప్తు చేయాలని ఆదేశించింది. దీనిని అందరూ స్వాగతించారు. సీఎం చంద్రబాబు నుంచి డిప్యూటీ సీఎం, విపక్ష నాయకుడు ఇలా.. అందరూ స్వాగతించారు. మంత్రి నారా లోకేష్ అయితే.. నిత్య సత్యం నినదించు! అనే క్యాప్షన్ కూడా పెట్టారు. సో.. మొత్తానికి అత్యంత తీవ్ర వివాదంగా అవతరించిన లడ్డూ వివాదం... మేలైన మలుపు తిరిగిందని నిపుణులు, విద్యాధికులు కూడా భావిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. ఇక, ఇప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ నేతృత్వంలో ఈ కేసు విచారణ సాగనుంది. అయితే.. ఇక్కడ చిత్రం ఏంటంటే.. సీబీఐకి అప్పగించిన ఏ కేసూ కూడా(ఏపీకి సంబంధించి) ఇప్పటి వరకు ముందుకు సాగలేదు. ఉదాహరణకు విజయనగరంలో రామతీర్థం శ్రీరాముని విగ్రహం శిరచ్ఛేధం జరిగినప్పుడు ఆ కేసును సీబీఐకి అప్పటి సీఎం జగన్ అప్పగించారు. ఎవరూ కోరకుండానే ఆయన ప్రధాని మోడీకి లేఖ రాసి కేసును అప్పగించారు. కానీ, ఇప్పటి వరకు ఈ కేసు విచారణ కు కూడా నోచు కోలేదు. ఇక, దీనికి ముందు అంతర్వేది రథం దగ్ధం వ్యవహారం కూడా అనేక మలుపులు తిరిగింది. ఈ కేసును కూడా బీజేపీ నేతల ఒత్తిడి, ప్రతిపక్షాల ఒత్తిడితో అప్పటి సీఎం జగన్ సీబీఐకి అప్పగించారు. సీబీఐ అధికారులు కూడా తాము ఈ కేసును దర్యాప్తు చేస్తామని చెప్పారు. కానీ, ఏళ్లు, పూళ్లు గడిచిపో యినా.. ఇప్పటి వరకు అంతర్వేది రథాన్ని ఎవరు తగుల బెట్టారు? దీనివెనుక ఎవరున్నారనే విషయం వెలుగు చూడలేదు. సీబీఐ విచారణ సాగుతూనే ఉంది. ఈ క్రమంలో ఇప్పుడు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవహారం కూడా ఇదే జాబితాలో చేరిపోతుందా? అన్నది ప్రశ్న. అయితే.. దీనిపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. పై రెండు కేసులు కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇనిషియేట్ తీసుకుని సీబీఐకి అప్పగించిందని పరిశీలకులు చెబుతున్నారు. కానీ, ఇప్పుడు సుప్రీంకోర్టు జోక్యంతో.. తన పర్యవేక్షణ, సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణ ఉంటుంది కాబట్టి విచారణ ఊపందుకుంటుందని మరికొందరు భావిస్తున్నాయి. పైగా సుప్రీంకోర్టు స్వయంగా ఏర్పాటు చేసిన కమిటీ కావడంతో విచారణ పరుగులు పెడుతుందని టీడీపీ నాయకులు అంటున్నారు. కానీ, ఇక్కడ చిత్రం ఏంటంటే.. సుప్రీంకోర్టు ఎలాంటి టైం పెట్టకపోవడం! దీనిప్రకారం.. సీబీఐ అధికారులు ఏమేరకు తొందరగా ఈ కేసును ఛేదిస్తారో చూడాలి.

## అనంతపురం జిల్లా కలెక్టర్ ను కలిసిన అంబికా విక్షిత్

**అనంతపురం అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తనయుడు అంబికా విక్షిత్ కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లాలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు.

## గురువంటే!!....



గురువంటే వెలుగురా!
భక్తితోడ మెలుగురా!
అజ్ఞానం తొలగించు
విజ్ఞాన కాగడా రా!
గురువంటే తెరువురా!
గమ్యాన్ని చేర్చునురా!
మహిలోన మహనీయుడు
కనిపించే దైవంరా!
గురువంటే సూర్యుడురా!
వెలుగు పూలు రువ్వునురా!
జీవితాలు వెలిగించి
భవిత బాగు చేయునురా!
గురువంటే మిత్రుడురా!
ఆత్మీయ బంధువురా!
గుండెలోని బరువు దించి
హాయినెంతో పంచునురా!
గురువంటే బ్రహ్మరా!
నుదుటి రాత మార్చునురా!
బ్రతుకులను సరిదిద్ది
ఘనులుగా నిలబెట్టునురా!
గురువంటే పొత్తంరా!
సమాజంలో అద్దంరా!
నిజమైన వైతాళికుడు
గొప్ప దార్శనికుడురా!

**-గద్వాల సోమన్న**
9966414580

## బిగ్ భారత్ క్రికెట్ లీగ్ లోగో, పోస్టర్ ఆవిష్కరించిన ఏసీఏ అధ్యక్షుడు,ఎం.పి. కేశినేని శివనాథ్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బిగ్ భారత్ క్రికెట్ లీగ్ (బి.బి.ఎల్) లోగో అండ్ పోస్టర్ ను ఏసీఏ అధ్యక్షుడు, ఎం.పి కేశినేని శివనాథ్ గురునానక్ కాలనీ లోని



విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో శనివారం ఆవిష్కరించారు. రాష్ట్రంలోని పలు సెక్టార్ల నుంచి ఈ లీగ్ లో మొత్తం 100 జట్టులు పాల్గొంటాయని ఏసీఏ అధ్యక్షుడు,ఎం.పి. కేశినేని శివనాథ్ కి బి.బి.ఎల్ ఫౌండర్ చారుణ్య సాయి వివరించారు. అలాగే ఐపిఎల్ తరహాలో ఈ టోర్నమెంట్ ను డిసెంబర్ నెలలో విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని సెక్టార్ వాళ్లు ఈ లీగ్ లో పాల్గొంటారని చెప్పారు . ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు,ఎం.పి. కేశినేని శివనాథ్ బి.బి.ఎల్ నిర్వాహకులను లీగ్ నిర్వహణ ఎలా వుంటుందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.బి.ఎల్ కో-ఫౌండర్స్ భరణి, చైతన్య, జశ్వంత్, మనీష్, సెక్రటరీ సూరజ్, వైస్ సెక్రటరీ రోహిత్, అడ్వైజరీ హెడ్ రవిశంకర్ పాల్గొన్నారు.

## తాడిపత్రిలో వేదమాత గాయత్రి దేవికి ప్రత్యేక పూజ

**తాడిపత్రి అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ లో వెలసిన శ్రీ వేదమాత గాయత్రీ దేవి దేవాలయంలో శనివారం దసరా శరన్నవరాత్రుల వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## సామాన్య భక్తుల సాఫీ దర్శనానికే మా ప్రాధాన్యం

- వీఐపీ పాసులు ఉన్నవారు నిర్దేశ సమయాల్లోనే దర్శనానికి రావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన.



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా ఉత్సవాలు మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారని.. క్యూలైన్ల ద్వారా భక్తులు అమ్మవారిని ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శించుకుంటున్నారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. దుర్గగుడి మీడియా పాయింట్ వద్ద అమె మాట్లాడుతూ సామాన్య భక్తుల సౌకర్యమే తమ ముఖ్య లక్ష్యం అన్నారు. దర్శనానికి వచ్చే వీఐపీలు తమకు నిర్దేశించిన సమయాల్లోనే రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచి 10 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశామన్నారు. అదే సమయాల్లో వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. నిర్దేశించిన సమయాల్లో కాకుండా ముందుగా గాని తర్వాత గాని వస్తే 500 రూపాయల క్యూ లైన్లలో పంపుతామన్నారు. వీఐపీ పాస్ లు వున్నవారు ఈ సూచన గమనించి అమ్మవారి దర్శనానికి నిర్దేశ సమయాల్లోనే రావలసిందిగా కలెక్టర్ కోరారు.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూదర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యుల సలహాలు సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామని సీపీ తెలిపారు. రూ. 300 టికెట్ దర్శనానికి వెళితే అరగంటలోపే దర్శనమవుతుందన్నారు. నవరాత్రుల సమయంలో నగరంలో ట్రాఫిక్ నియంత్రించామని.. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సైబర్ క్రైమ్ గురించి ఈ వేడుకల్లో అవగాహన కల్పిస్తున్నామని సీపీ రాజశేఖర బాబు తెలిపారు.

## శక్తి పటాల వద్ద యువకులు ఘర్షణ!!!

### 17 మంది రిమాండ్ వీరిలో 14 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు!!!



**మచిలీపట్నం అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం రెండవ తేదీ తెల్లవారుజామున శక్తి పట్టాల వద్ద కొంతమంది యువకులు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. గాయాలైన వారిలో ఒకరు పరిస్థితి విషమంగా ఉండటంతో మచిలీపట్నం వైద్యుల సూచన మేరకు విజయవాడ ఆస్పత్రికి తరలించారు. దసరా నవరాత్రులలో భాగంగా (కంటిలో చుక్క) అమ్మవారికి దృష్టి కలిగించే శక్తి పటాల ఊరేగింపులో ఘర్షణ పడిన వారిపై ఆర్ పేట పోలీసులు 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా శనివారం డీఎస్పీ అబ్దుల్ సుభాన్ విలేకరుల సమావేశం లో పూర్తి వివరాలు వెల్లడించారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం దసరా నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా మొదటి రోజు తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులపై 17 మంది మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దాడికి పాల్పడిన 17 మందిని పై అత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన వారిలో 14 మంది గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బీటెక్ స్టూడెంట్స్ ఉన్నారు.ఈ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ దసరా పండగ కార్యక్రమాలలో శక్తి పటాలు నిర్వహించడం బందరు ప్రజల ఆచారం అని అన్నారు. శక్తి పటాల నిర్వహించే కమిటీ వారికి కొన్ని సూచనలు చేశారు. శక్తి పటాల ఊరేగింపు సమయంలో అల్లరి మూకలు ఘర్షణకు పాల్పడితే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. మద్యం మత్తులో అల్లర్లకు, ఘర్షణకు పాల్పడిన వారిపై పోలీసులు నిర్ధాక్షణంగా వ్యవహరిస్తామని ,రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేయడానికి కూడా వెనుకాడమని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు ఎస్ఐ మణి పోలీస్ కానిస్టేబుల్ లో తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్లను దేవాలయాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.

- వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆనాడు 70 కోట్ల రూపాయలు నిధులను కేటాయించి శాశ్వత ప్రాతిపదికన అమ్మవారి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు, అదేవిధంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే మహా మండప నిర్మాణం జరిగిందని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ గుర్తు చేశారు. శనివారం ఆయన తన సతీమణి, ఆయన అనుచరులతో శ్రీ కనకదుర్గమ్మ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ దేవాలయం అభివృద్ధి కోసం పాటుపడిన వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రస్తుత ప్రభుత్వం కృషి చేయాలని హితవు పలికారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మీడియా పాయింట్ వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తరపున దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అధికారులందరికీ అమ్మవారి దసరా ఉత్సవాల నిర్వహణలో పాల్గొనడం ఇదే మొదటిసారి గనుక అందరూ ఎంతో బాధ్యతగా సమన్వయంతో పనిచేసే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డి 70 కోట్ల రూపాయలు నిధులను కేటాయించి శాశ్వత ప్రాతిపదికన అమ్మవారి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు, అదేవిధంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే మహా మండప నిర్మాణం జరిగిందన్నారు.ఎంపీ కేసినేని చిన్ని కేంద్రం నుంచి 100 కోట్ల రూపాయలు మంజూరు చేయించి అమ్మవారి ఆలయం అభివృద్ధి చేస్తామని ప్రకటన చేశారు. ఈ మాటకి కట్టుబడి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.దేవుళ్లను దేవాలయాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. సనాతన ధర్మంపై అనేక సందర్భాలలో దాడులు జరిగినా సనాతన ధర్మంకు ఇసుక రేణువంత కూడా ఉపకారం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.

## శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 5 : (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిల్ల హనుమంతరావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు (పి.సి ), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా సందర్భంగా ప్రతి నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు వివరించారు. దేవస్థానంలో దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, తత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పిల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 3 రోజు అమ్మవారి అవతారం లో శ్రీ అన్నపూర్ణ దేవి దర్శనం

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి)**:- కొండపల్లి పట్టణంలోని మెయిన్ బజార్లో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవ్ కమిటీ భక్తుల కొరకు అన్ని ఏర్పాటు చేసి ఉదయం సాయంత్రం వేదమంత్రాలతో అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రార్థిస్తూ అందరికీ శ్రీ దేవీ శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## సామాన్య భక్తుడు రూ 18 లక్షలు విలువైన బంగారు మంగళ సూత్రాలు బహుకరణ..

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5:(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందూ సమాజంలో ప్రతి వివాహిత మహిళకు బంగారంతో మంగళసూత్రం చేయించుకోవాలనే ఆకాంక్ష ఉండడం సహజం. కానీ... ప్రకాశం జిల్లా కొండేపి



పట్టణానికి చెందిన ఒక సామాన్య చిరు వ్యాపారి... అంకురయ్య అనే భక్తుడు మాత్రం దుర్గమ్మ పట్ల ఉన్న అచంచలమైన భక్తి విశ్వాసాలతో తన గ్రామంలో ప్రతి ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ అమ్మవారికి ఇంకా... నేను ఏమి ఇవ్వగలను...అనే ఆలోచన రావడంతో... బాగా పరిచయం ఉన్న శ్రీనివాస శాస్త్రి అనే వేద పండితుని సలహా మేరకు బంగారు మంగళసూత్రాలు అమ్మవారికి కానుకగా ఇవ్వాలని సంకల్పం చేసుకున్నారు. తన ఆర్థిక శక్తికి మించిఎక్కువగా ఖర్చు అయినప్పటికీ...జగన్మాత పట్ల ఉన్న భక్తి విశ్వాసాలే తనకు ఈ శక్తిని ప్రసాదించాయని దాత అంకురయ్య, రాజేశ్వరి దంపతులు భావోద్వేగంతో చెప్పారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. ఎస్. రామారావు దాతలను అభినందించారు.

## దుర్గామాతకు వెండి నెమలి బహుకరణ

### దాతలను అభినందించిన ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.ఎస్. రామారావు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భక్తులకు కొంగు బంగారంగా... ఇంద్రకీలాద్రిపై వెలసిన జగజ్జననికి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో భక్తితో కానుకలు సమర్పించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. ఈ విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని ఎంతోమంది భక్తులు అమ్మవారికి కానుకలు సమర్పిస్తుంటారు. గుంటూరుకు చెందిన చేబ్రోలు పుల్లయ్య అనే దుర్గామాత భక్తుడు వెండితో తయారు చేయబడిన నెమలిని శనివారం జగన్మాతకు బహుకరించారు. ఈ బహుమతిని అందజేసిన దాతలకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.ఎస్. రామారావు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దాతలకు శేష వస్త్రంతో పాటు, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో శనివారం



జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ కుటుంబ సమేతంగా అన్నపూర్ణ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి వస్త్రాలు ప్రసాదం అందజేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎక్కడ కూడా భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, 39వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్, 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చంద్రఘంట దేవీ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దసరా శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా శ్రీ దేవి కరుమారి అమ్మన్ అమ్మవారు దసరా ఉత్సవాల్లో మూడోరోజైన శనివారం శ్రీ చంద్రఘంట దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. వేలాదిమంది భక్తులు అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు. ధ్యానం పిండజప్రవరారూఢా చండకోపాస్త్రకైర్యుతాప్రసాదం తనుతే మహ్యాం చంద్రఘంటేతి విశ్రుతా ఆనే శ్లోకం తో ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పక్కన స్వయంభూ శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ఈ నెల 3 వ,తేదీ నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో నిత్యం ప్రత్యేక పూజలు హోమాలు జరుగుతున్నాయి.శక్తి పీఠంలో ప్రతిరోజూ నిత్యాన్నదాన కార్యక్రమంలో జరుగుతుంది.

## ప్రముఖ న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు సోదరుడు వెంకటరమణ ఆకస్మిక మృతి



**విజయవాడ పశ్చిమ ,అక్టోబర్ 5, (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రముఖ న్యాయవాది, చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పీ సీ) సోదరుడు పిళ్లా వెంకటరమణ శనివారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు ప్రముఖులు వెంకటరమణ స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. పిళ్లా వెంకటరమణ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.

# దసరా ఉత్సవ ఏర్పాట్లలో అచౌకర్యాలకు తావు లేకుండా చూడండి

**నగర పారిశుధ్య నిర్వహణలో లోపం ఉండకూడదు**

**నగరాభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు,జాప్యం ఉండకూడదు**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా ఉత్సవాలు ఉన్నప్పటికీ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పారిశుద్ధ్య నిర్వహణ, నగరాభివృద్ధి పనుల్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర దసరా ఉత్సవాల ఏర్పాటు నగర పారిశుధ్య నిర్వహణ మరియు అభివృద్ధి పై శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో కమిషనర్ ధ్యానచంద్ర శాఖాధిపతులందరితో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న సమస్యలను చర్చించారు,శాఖధిపతులు అందరూ వరదలు తర్వాత వారి వారి శాఖల్లో ఎటువంటి మరమ్మతులు ఉన్నాయి వాటికి తీసుకున్న చర్యలు ఏంటి, చేపట్టాల్సిన పనులు ఏంటి, వంటి విషయాలపై చర్చించారు. శాఖాధిపతులందరూ సచివాలయం సిబ్బందితో ఆ ప్రాంతంలో గల సమస్యలన్నీ సమన్వయంతో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలలో పార్కులను అభివృద్ధి చేయాలని, ఉన్న పార్కులలో ఎటువంటి సమస్యలు ఉన్నాయి, వాటికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి, వంటి విషయాలపై సంపూర్ణ నివేదికతో రావాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్ మోహన్ ను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థకు నూతనంగా విధులు స్వీకరించిన చీఫ్ ఇంజనీర్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లను, తామే స్వయంగా ఫీల్డ్ లో వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందితో అక్కడ ఉన్న సమస్యలు ఏంటో తెలుసుకొని వాటికి తగ్గ చర్యలు పరిష్కారాలతో నివేదికతో రావాలని ఆదేశించారు. శాఖాధిపతులందరూ ఒకరికొకరు సమన్వయంతో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరెండింటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, సూపరెండింటింగ్ ఇంజనీర్లు (ప్రాజెక్ట్స్) పి. సత్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన దర్గా కమిటీ ముస్తాక్ అహమ్మద్, కాల పరిమితి

■ హజరత్ సయ్యద్ గాలిబ్ షాహిద్ దర్గా కొత్త కమిటీ కోసం ఈ నెల 13 న సర్వసభ్య సమావేశం ■ నూతన కమిటీ ఎన్నికల దిశగా అడుగులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ భవానిపురం లో ఉన్న 436 సంవత్సరాల ప్రాముఖ్యత గల హాజరత్ సయ్యద్ గాలిబ్ షాహిద్ దర్గా కమిటీ కాల పరిమితి ముగిసింది. గత రెండు సంవత్సరాల నుండి ముస్తాక్ అహ్మద్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దర్గా కమిటీ గతనెల 14 తేదీన గడువు పూర్తయినందున కొత్త కమిటీ నియమించుకోవడం కోసం,దర్గా ముజావర్లు గౌరవ సలహా దారులతో మమేకమై,కొత్త కమిటీ బాధ్యతలను తీసుకునేందుకు ఈనెల 13 తేదీన ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు దర్గా ముజావర్లు జనరల్ బాడీ మీటింగ్ సర్వసభ్య సమావేశం నికి పిలుపునివ్వడం జరిగింది. కావున హజరత్ సయ్యద్ గాలి షాహిద్ దర్గా ముజావర్లు అందరూ సర్వసభ్య సమావేశానికి హాజరై కొత్త కమిటీ నియామకం కోసం సహకరించి దర్గా అభివృద్ధికి పాటుపడగలరని దర్గా భాద్యులు ఎమ్ డి హిమాయత్అలీ,ఎస్ కే నాయబ్ రసూల్,ఎమ్ డి జక్రియ శనివారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## దామచర్ల సత్య, నూకసాని బాలాజీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



**కనిగిరి అక్టోబర్ 5 వార్తా ప్రభ ప్రతినిధి**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం టి నాయుడుపాలెం కు చెందిన దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర



పర్యాటక అభివృద్ధి చైర్మన్ గా నూకసాని బాలాజీ శనివారం విజయవాడలోని చాంబర్లలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారి వురిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని, మారి టైం రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో హెూంమంత్రి వర్యులు అనిత, మంత్రులు సత్యప్రసాద్, రవికుమార్, స్వామి టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకారములో కన్యకా పరమేశ్వరి



**అనుమసముద్రంపేట అక్టోబర్ 5 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం గజలక్ష్మీ అలంకారములో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజ సామాగ్రిని ఉభయ దాతలు రాజా వెంకటేశ్వర్లు కుమారులు రాజా శ్రీనివాసులు రాజా బాలాజీ రాజా సుధీర్ రాజపూటి హజరత్తయ్య కుమారుడు వీర హరీన్ కూరపాటి వెంకట కృష్ణయ్య మనమడు కూరపాటి మధులు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్ కు బొలియశెట్టి శ్రీకాంత్ శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):-** రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, అభినవ అంబేద్కర్ తమ్మిరెడ్డి శివశంకర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజయవాడలోని వారి కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

## వృత్తి విద్య కోర్సుపై విద్యార్థులకు అవగాహన

**యల్లనూరు అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యల్లనూరు మండల పరిధిలోని తిమ్మంపల్లి గ్రామంలో విద్యార్థులకు వృత్తి విద్య కోర్సుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని సచివాలయంలో ఇంటర్ షిప్ ను సమగ్ర శిక్ష స్కిల్ డెవలప్మెంట్, టైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు వెంకటేష్, సచివాలయ సిబ్బంది విద్యార్థులకు పలు సూచనలు సలహాలు సైతం అందజేశారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థించా...

■ ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణరాజు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రజలపై రాష్ట్ర ప్రజలపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని దుర్గామాతకు ప్రార్థించినట్లు ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణరాజు చెప్పారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. దర్శనం అనంతరం మీడియా పాయింట్లో ఆయన మాట్లాడుతూ బాల్యం, విద్యాభ్యాసం చేసే సమయంలో క్రమం తప్పకుండా ప్రతి ఏటా దసరా శరన్నవరాత్రుల సమయంలో క్రమం తప్పకుండా దర్శనం చేసుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. గత ఐదు సంవత్సరాలలో అమ్మ వారిని దర్శించుకోలేక పోయానన్నారు. జగన్మాత అనుగ్రహంతో తిరిగి దర్శనం పొందగలిగానన్నారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని అభినందించారు. అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి కారణం వివరించారు. తన తల్లి పేరు కూడా అన్నపూర్ణ కావడం వల్లనే ప్రతి సంవత్సరము అన్నపూర్ణాదేవి అలంకారం రోజునే అమ్మవారిని దర్శించుకుంటానన్నారు. ఏడాది ఇంతకంటే వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరిం చారు.

## వినూత్న ఆలోచనలను వెలికితీసేందుకు సైన్స్ ప్రాజెక్టు కాంపిటీషన్స్




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):-** విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించే విధంగా జాతీయ సైన్స్ ప్రాజెక్ట ‌కాంపిటీషన్స్ నిర్వహించినట్లు చీరాల నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు గౌరీ అమర్నాథ్ తెలిపారు. కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో జీవైఎస్ ఆవిష్కార్ - 2024 అవార్డుల ప్రదానోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంపై ప్రభావం చూపగల, అలాగే మార్కెట్ కు సంభావ్యతను కలిగి ఉండే ప్రదర్శించదగిన వినూత్న ఆలోచనలను గుర్తించడం కోసం ఈ కాంపిటీషన్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్ సాగర్ పబ్లిక్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి ఆరుష్ నాగ్ (రూ.30 వేలు) ప్రథమ, అదే పాఠశాల విద్యార్థి లక్ష్య రాక్ సింగ్ ఠాకుర్ (రూ.25 వేలు) ద్వితీయ, కర్ణాటక ప్రభుత్వ సరస్వతి బాలికల హైస్కూల్ విద్యార్థిని సంజన (రూ.20 వేలు) తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. మరో 10 కన్సోలేషన్ బహుమతులు బహూకరించారు. ఇన్నోవేటివ్ ఐడియాస్ తో విచ్చేసిన విద్యార్థులందరినీ అభినందించారు. కార్యక్రమంలో ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుడు అలా ఇప్పుడు ఇలా ఆ నాయకుడు తీరు మారేదెలా

■ ఆదురుపల్లిలో నీటి కుంట నుండి అక్రమంగా మట్టి రవాణా ■ చివరికి చేసేదేమీ లేక ఆగిన వైనం ■ కూటమిలో ఉన్నాం కాబట్టి భరిస్తున్నాం...బిజెపి కుంకు బాలయ్య నాయుడు



**చేజర్ల అక్టోబర్ 05 (వార్తాప్రభ)** మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలంలోని పలు చెరువుల నుండి మట్టి అక్రమ రవాణా చేసిన సంగతి అందరికి తెలిసిందే. అయితే శనివారం ఉదయం నుండి మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో స్మశాన వాటిక పక్కనే ఉన్న ప్రభుత్వ నీటి కుంట నుండి అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అండ దండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు.అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడి అండ దండలతో ఇలా అక్రమంగా మట్టిని తరలించడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇటీవల ఇదే గ్రామంలో ఇంటి నిర్మాణాల కోసం మట్టి తోలుకుంటుంటే సదరు అధికార పార్టీకి చెందిన స్థానికంగా ఉన్న నాయకుడు తోలేందుకు వీలులేదని తన బలాన్ని ఉపయోగించి పేదలు ఇళ్లకు మట్టిని తోలుకుంటుంటే ఆపివేయడం జరిగినదని బిజెపి సీనియర్ నాయకుడు తెలపడం జరిగినది.ఆ గ్రామానికి చెందిన నాయకుడి అండదండలతో శనివారం అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలడం చర్చనీయాంశ మైంది. పేదలు తమ ఇళ్లకు మొరం మట్టి తోలుకుంటే ఓర్చుకోలేని ఆ నాయకుడు ఇవాళ నీటి కుంట నుండి మట్టిని ఎలా తోలుకుంటా డని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయంపై చేజర్ల మండల రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు వివరణ తెలుపుతూ గతంలో మాకు సంబంధించిన ఆదురుపల్లికి చెందిన స్థానికులు వారి ఇంటి అవసరాలకు రెండు ట్రిప్పులు మట్టి తోలుకోవాలంటే కూడా అదే నాయకుడు తోలెందుకు వీలు లేదంటూ అడ్డుపడి ఆపడం జరిగినది.మరి ఇప్పుడు ఎలా ఆయన ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని ఎలా తోలు తాడంటూ అధికారులకు ఈ విషయం తెలియజేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలకు ఒక న్యాయం పెత్తందారికి ఒక న్యాయం అంటూ అధికార పార్టీకి చెందిన నాయకుడిని ప్రశ్నిస్తూ వివరణ ఇచ్చారు.కూటమిలో ఉన్నాం కాబట్టి భరిస్తున్నా మంటూ ఇకనైనా ఆ నాయకుడు తీరు మార్చుకోకపోతే పోరాటం చేస్తామని తెలిపారు.



## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం పీవీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం చేశారు.వైయస్సార్ కాలనీ భీమరాజు గుట్ట మరియు జూపూడి లో ట్రస్ట్ చైర్మన్ పచ్చిగోళ్ళ వెంకటరత్న రాజ్ (పండు ) చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరత్నరాజు మాట్లాడుతూ విపత్తులు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ బాధితులకు అండగా నుంచి తమ వంతు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాజేష్, పోతనపల్లి ప్రదీప్, గోపి మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ళ నారాయణరావు!!!

**వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించిన కొల్లు !!!**



**మచిలీపట్నం అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఏపీఎస్ ఆర్టీసీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా కొనకళ్ల నారాయణను కలిసి సత్కరించిన రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆర్టీసీ కార్యాలయంలో కొనకళ్ళ నారాయణరావు ను కొల్లు దుశ్శాలువాతో సత్కరించి, వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహూకరించారు. సామాన్య ప్రజలకు మెరుగైన ప్రయాణ సదుపాయాలు కల్పించడానికి ప్రాధాన్యం ఇవ్వాలని కొనకళ్ళను కొల్లు కోరారు. కార్మిక నాయకునిగా, ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తుకు మెరుగైన ప్రణాళికలను రచించాలన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించే సామర్థ్యం కొనకళ్ల న్నాయణరావుకు ఉందని ఆయనను కొనియాడారు.

## వరద సాయంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

■ వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణ




**విజయవాడ, అక్టోబర్ 5:(వార్తాప్రభ)**వరద బాధితులకు అందించిన సాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. బాధితుల్లో ఎవరిని పలకరించినా హృదయాన్ని కదిలించే కన్నీటి గాథలే వినిపిస్తున్నాయన్నారు. వరద సాయంగా ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం ఇటీవల రూ.1,036 కోట్లు ప్రకటించడంతో పాటు దాతలు పెద్దఎత్తున విరాళాలు అందించారని.. అయినా బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటం బాధాకరమన్నారు. 179 వార్డు సచివాలయాల పరిధిలో 14 వేల మంది మాత్రమే మిగిలినట్లు అధికారులు చెబుతున్నా.. వాస్తవానికి 50 వేల కుటుంబాలకి పైగా సాయం అందలేదన్నారు. కలెక్టరేట్ వద్ద నిత్యం పోటెత్తుతున్న బాధితుల రద్దీనే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నగరంలోని మొత్తం బాధితులు.. ప్రభుత్వం వారికి అందించిన సాయాన్ని గణాంకాలతో ప్రకటించాలన్నారు. ఒక్కో సచివాలయ పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఎంతమంది నివసిస్తున్నారు..? ఫస్ట్ ఫ్లోర్ లో ఎంత మంది నివసిస్తున్నారు..? టూవీలర్ లు ఎన్ని..? ఫోర్ వీలర్ లు ఎన్ని..? ఆటో కార్మికులకు అందించిన సాయం వివరాలను వెల్లడించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి డీటీలు, రెవెన్యూ సిబ్బందిని తీసుకువచ్చి సర్వే నిర్వహించడంతో ఎన్యుమరేషన్ మొత్తం లోపాలతో నిండిందని.. ఈ ప్రాంతంలో ఉన్న వాలంటీర్లను వినియోగించుకుని ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. నెల రోజులు గడుస్తున్నా.. నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైన ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఏవిధంగా అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. గత పది రోజులుగా బాధితులు కలెక్టరేట్ చుట్టూ, వార్డు సచివాలయాల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతుండటం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోందన్నారు. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలామని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కనీసం పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే వరద బాధితులకు అందించిన సాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయి పరిహారం అందించకపోతే.. బాధితుల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పడుతుందని హెచ్చరించారు.

# సమతా విద్యాసంస్థల్లో బతుకమ్మ సందడి

■ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి



**తొర్రూరు అక్టోబర్ 5(వార్తా ప్రభ)** సమతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో సమతా డిగ్రీ పీజీ కళాశాల ఆవరణలో శనివారం బతుకమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకాని ఆయన పేర్కొన్నారు. పూలతో దేవుడిని పూజించడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఉంటే, తెలంగాణ ప్రాంతంలో మాత్రం పువ్వులనే దైవంగా ఆరాధించడం అనేది ఒక గొప్ప సంస్కృతి అన్నారు. మహిళలు ప్రతి ఏటా ప్రత్యేకంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. అదేవిధంగా బతుకమ్మ పాటలలో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు పోరాటాలు దాగి ఉన్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రక్షించి భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత నేటి విద్యార్థిని విద్యార్థుల మీద ఉ ందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లు వెంకన్న,రవీందర్, నవీన్, చంద్రబాను,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,అక్టోబర్5 (వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన నేతలు అభిమానులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున ఆయనను కలిసి శాలువా పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును చంద్రారెడ్డి కట్ చేసి పలు సేవా కార్యక్రమా లలో పాలుపంచుకున్నారు. తనపై చూపుతున్న అభిమానాన్ని ఎన్నటికీ మరవబోనని ఈ సందర్భంగా చంద్ర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆర్.భగవంత రెడ్డి, నరసింహులు ముదిరాజ్, కెవి రాజు ,ధర్మారావు, కొందూరు.వెంకటేష్ ,ఆడెపు ప్రభాకర్ , శ్రీనివాస్ రెడ్డి, మారెళ్ళ శ్రీనివాస్, శ్రీధర్ పటేల్, అనంతరాములు, వెంకటేష్ చారి, , కన్నారావు, వనం ఆంజనేయులు, కిరణ్ కుమార్ ,శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి ,బట్టు నరసింహారెడ్డి ,ముత్యం వెంకట్ రెడ్డి, చంద్రయ్య, పాండు గౌడ్, నరసింహులు, గడ్డం లక్ష్మీనారాయణ ,చారి, ప్రతాపరెడ్డి ,, శంకర్ , మొగుళ్ల కనకా రెడ్డి , దాకురి.తిరుపతిరెడ్డి ,అంకయ్య ,గోపాల్, శంకర్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, కొందూరు యాదగిరి, సుదర్శన్, గజేంద్ర రెడ్డి , మోహన్ రెడ్డి , కల్పన , సులోచన, లావణ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు అలెన్ మారుపేరు

## జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ గోపీచంద్






**హైదరాబాద్అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) అ**లెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ క్రమశిక్షణకు మారుపేరు అని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. శనివారం నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ అలెన్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా శిక్షణ సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించడం శుభపరిణామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ నైపుణ్యాలను మరింత సాన పెట్టుకునేందుకు అలెన్ ఒక మంచి వేదిక అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, అక్షర విద్యాసంస్థల చైర్మన్ జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ బ్యాడ్మింటన్‌కు కేరాఫ్ గోపీచంద్ అకాడమీ ఎలానో పోటీ పరీక్షల శిక్షణకు అలెన్ కూడా అంతే విశిష్ఠమైన సంస్థ అని చెప్పారు. హైదరాబాద్‌లో అలెన్–అక్షర విద్యాసంస్థలు కలిసి పనిచేయనున్నాయని అన్నారు. విద్యార్థులకు మేలు చేకూర్చడమే తమ లక్ష్యమన్నారు. అలెన్ సంస్థల సీఈఓ నితిన్ కుక్రేజా మాట్లాడుతూ తొలి దశలో భాగంగా ఐదు క్యాంపస్‌లను అలెన్ ప్రారంభించనుందని, వచ్చే మూడేళ్లలో 20 వేల మంది విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున అవార్డీ అనుప్ యమ, సౌత్ ఇండియా హెడ్ మహేష్ యాదవ్, అలెన్, అక్షర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో సందడిగా దసరా ఉత్సవాలు

■ అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ ఆటలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 5 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు సందడిగా సాగుతున్నాయి. ప్రతి రోజు శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి శిల్పారామం ఆవరణలో సందర్శకులతో పాటు బతుకమ్మ ఆటను ఆడుతున్నారు. సందర్శకులకు దాండియా ఆటను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన





భరతనాట్య గురువర్యులు ఆశకుమార్ శిష్య బృందం భవ్య,సంజన,శరణా,గానవి,హంస,గగన కళాకారులూ ఘం గణపతి,రాజరాజేశ్వరీ అష్టకం, మహాదేవ శివ శంభో,మాతే అంశాలను ప్రదర్శించారు. కలర్స్ అఫ్ డాన్స్ గురువర్యులు కుమారి ఎం ఎస్ ఎల్ ప్రవీణ "అవతారిణి" కూచిపూడి నృత్య రూపకాన్ని ప్రదర్శించి మెప్పించారు. పూర్వరంగం, గణేశా ప్రార్ధన,బాలాత్రిపురసుందరి, గాయత్రీదేవి,అన్నపూర్ణ దేవి, లలిత త్రిపురసుందరి,శ్రీ లింగ భైరవి దేవి,శ్రీ మహా లక్ష్మి దేవి, శ్రీ సరస్వతి దేవి,శ్రీ దుర్గ దేవి, శ్రీ రాజరాజేశ్వరీ దేవి,మంగళం తొమ్మిది మూర్తుల అమ్మవారి స్వరూపాలను ప్రదర్శించారు. ఈరోజు నుండి ట్రైబల్ డిపార్ట్మెంట్ వాళ్ళ "ఆది మహోత్సవ" ఎక్సిహిబిషన్ ప్రారంభమయింది.

# ఆర్టీసీ బస్సులో అక్రమంగా 27 కేజీల వెండి రవాణా?

■ చేతివాటం చూపించిన విజిలెన్స్ అధికారులు? ■ చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్న ఆర్టీసీ డిఎం!!!



**మచిలీపట్నం అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )**మచిలీపట్నం శనివారం ఇటీవల కాలంలో మచిలీపట్నం ఆర్టీసీ డిపో పై పలు విమర్శలు వెల్లు వెతుతున్నాయి. మచిలీపట్నం ఆర్టీసీ డిపో లో పనిచేసే డ్రైవర్ శ్రీనివాసరావు బందరు డిపో పై సంచలన ఆరోపణ చేశారు. మచిలీపట్నం డిపో నుండి విశాఖపట్నం వెళ్లే ఆర్టీసీ బస్సులో 27 కేజీల వెండి ఎటువంటి కార్గో బిల్స్ లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆర్టీసీ బస్సు డ్రైవర్ శ్రీనివాసరావు ఆరోపించారు. వెండి తరలించిన వారిపై చర్యలు తీసుకోకపోతే మచిలీపట్నం డిపో గ్యారేజ్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. మచిలీపట్నం డిపోలో ఉద్యోగం చేస్తున్న డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు గత నెల 28వ తారీకు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో విశాఖపట్నం వెళ్లే బస్సులో పెడన నుండి ఎటువంటి కార్గో బిల్స్ లేకుండా 27 కేజీలు వెండి పార్సిల్ ను బస్సులో వేసి అక్రమంగా రవాణా చేస్తున్నారని అన్నారు కార్గో బిల్స్ లేకుండా ఒక పార్సెల్ ను విశాఖపట్నం బస్సు లో పెడన కు చెందిన వ్యాపారస్తులు డ్రైవర్ కృష్ణకు కొంత మొత్తం లో డబ్బులు ఇచ్చి ఆ పార్శిల్ ను విశాఖపట్నంలో అందజేయాలని పార్శిల్ ను బస్సులో వేశారు. డ్రైవర్ పార్సెల్ పై అనుమానం వచ్చి విజిలెన్స్ వాళ్లకు సమాచారం అందించారని అన్నారు. ఆర్టీసీ డిపో విజిలెన్స్ కు చెందిన కొంతమంది అధికారులు హనుమాన్ జంక్షన్ నక్కపల్లి టోల్గేట్ వద్ద బస్సులో ఉన్న పార్సిల్ లో ఏముందని తనిఖీ నిర్వహించడానికి అదే బస్సులో ప్రయాణం చేసి విశాఖపట్నం వెళ్లారు. అనంతరం ఆ పార్సెల్ ను తెరిచి చూడగా అది వెండి అని తేలడంతో దాన్ని బరువు కాట వేయాగా 27 కేజీలు ఉందని నిర్ధారించాలన్నారు. అయితే ఈ పార్సెల్ ను పోలీసు వారికి అప్పగించి వెండిని సీజ్ చేసి డిపో మేనేజర్ కు సమాచారం ఇవ్వకుండానే ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు కొంతమంది ప్రోత్బలంతో లంచం తీసుకుని వదిలేసారని సదరు ఘటనపై తన వద్ద పూర్తి సమాచారం ఉందని శ్రీనివాసరావు అన్నారు. ఇదేవిధంగా మచిలీపట్నం ఆర్టీసీ బస్సులలో నిషేధ మారకద్రవ్యాలు రవాణా చేస్తే ఏం చేస్తారు అని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సులలో రవాణా చేసే వాటిపై తనిఖీ లేకపోవడం అక్రమార్కులు రెచ్చిపోతున్నారని అన్నారు. విజిలెన్స్ కు పట్టుబడిన పార్సెల్ వెండి అని నిర్ధారించిన బస్సు డ్రైవర్ పై విజిలెన్స్ అధికారులపై చర్యలు తీసుకోకపోవడం తో ఆర్టీసీ డిఎం ,ఆర్ఎంల హస్తము ఉందని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి అన్నారు. విషయం బయటికి పోకుండా ఆర్టీసీ అధికారులు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని దీనిపై ఎంక్వయిరీ వేసి లంచం తీసుకుని ఇలా అక్రమంగా వెండి రవాణా చేస్తున్న బస్సు డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపోలో జరుగుతున్న అక్రమాలపై ,వెండి ను అక్రమంగా రవాణా చేస్తున్న ఘటనపై పూర్తి విచారణ జరిపి వచ్చిన నివేదిక ప్రకారంగా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు, ప్రజలు కోరుకుంటున్నారు

# జర్నలిస్ట్ మిత్రుడి కుమార్తె చదువు నిమిత్తం తాత్వికులు శివశ్రీ చిట్టా లక్ష్మీనర సింహా శాస్త్రి ఆర్థిక సహాయం

## పాత్రికేయులు భగవంతుని కి ప్రీతి పాత్రులు అని ఆశీస్సుల



**జగ్గయ్యపేట అక్టోబర్ 5 (వార్తప్రభ)**జగ్గయ్య పేట ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుడు, నిరుపేద జర్న లిస్ట్ తురక రాంబాబు కుమార్తె శాశ్వత చదువు నిమిత్తం తాత్వికులు శ్రీ గాయత్రీ ఆశ్రమ వ్యవస్థాపకులు శివశ్రీ చిట్టా లక్ష్మీ నర సింహ శాస్త్రి జన్మదినోత్సవం సంద ర్భంగా



శనివారం?5000/– ల నగదును బ్రాహ్మణ బజార్ లోని తన నివాసంలో అందజేశారు. సమాజ హితం కోసం పనిచేసే పాత్రికేయులంటే తనకు ఎంతో ఇష్టమని, నిస్వార్థంగా తమ కుటుంబాల ను తమ జీవితాలను ఫణంగా పెట్టి పని చేస్తున్న జర్నలిస్టులు భగవంతునికి ప్రీతిపాత్రులని శాస్త్రి అన్నారు. వారి కుటుంబాలలో సుఖశాంతులు వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. శివ శ్రీ చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి జన్మ దినోత్సవ సందర్భంగా పాత్రికేయులు ఆయనను దుస్సాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏపిఎంపిఏ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, కోశా ధికారి యంద్రాతి రాకేష్, జాయింట్ సెక్రటరీ వి వెంకన్న బాబు, ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ బి. రాంబాబు నాయక్, జిల్లా కమిటీ నాయకులు శ్రీనివాసరావు, వంశీ కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాస రావు, కరిసే మధు, మరువాడ ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# లలిత దేవి అలంకరణలో దర్శనమిచ్చిన బాలా త్రిపుర సుందరి

**కోడూరు, అక్టోబర్ 5 (వార్తా ప్రభ)** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం లింగారెడ్డి పాలెం గ్రామంలో వేంచేసున్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి సమేత బాల త్రిపుర సుందరి అమ్మవారు లలితా దేవిగా దర్శనమిచ్చారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# "ఘనంగామాజీ మంత్రిగడ్డం వెంకటస్వామి జయంతివేడుకలు"



**అడ్డగూడూరు: సెప్టెంబర్ 05( వార్త ప్రభ )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అడ్డగూడూర్ ఎంపీడీవో శంకరయ్య , ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి మహిళా కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు



**జగ్గయ్యపేట అక్టోబర్ 5 (వార్తప్రభ)**పట్టణం లోని స్థానిక వాగ్దేవి మహిళా కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాలకు చెందిన బిఎస్సి బీకాం ఇంటర్ విద్యార్థినిలు బతుకమ్మ పాత పాటలతో నృత్యాలు ప్రదర్శిస్తూ పెద్దపెద్ద బతుకమ్మలను ఏర్పరచుకొని బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ బి. సరిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యాపక బృందం ఏర్పాట్లను ఘనంగా చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జ్వాలిత్ సాయి, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన లైవ్ బతుకమ్మ విన్యాసాలు వేషధాలు అలరించాయి.

# జర్నలిస్టుల సంక్షేమానికి ఏ పి జె ఎఫ్ నిరంతరం పాటు పడుతుంది

## –జనరల్ సెక్రెటరీ మారెళ్ళ వంశీ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీజేఎఫ్ జర్నలిస్టులకి హెల్త్ కార్డులు , భీమా సౌకర్యం మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు, వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందని జర్నలిస్టుల సంక్షేమ కోసం నిరంతరం పాటు పడుతుందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం జనరల్ సెక్రెటరీ మారెళ్ళ వంశీకృష్ణ తెలిపారు . విజయవాడ నగరంలోని పున్నమి ఘాట్ , హరిత రిసార్ట్స్ ఐలాండ్ లో శనివారం ఉదయం రాష్ట్ర ఉ పాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫారం (ఏపీజేఎఫ్) రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన ప్రసంగించారు . శనివారం నిర్వహించారు. ఏపీ జె ఎఫ్ జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు . వచ్చే జనవరిలో ఏపీజేఎఫ్ రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు కానున్న నేపథ్యంలో సభ్యత్వాల నమోదు జిల్లాల కమిటీ పునరుద్ధరణ నిమిత్తం ఎనిమిది మంది సభ్యులతో అడ్ హాక్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం నిర్ణయించింది . ఈ కమిటీలో ప్రస్తుత అధ్యక్షులు చెవుల కృష్ణ ఆంజనేయులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య , హెచ్ఎంటీవీ స్టేట్ బ్యూరో రాము , మహా న్యూస్ స్టేట్ ఇంచార్జ్ , కడపకు చెందిన శ్రీనాథ్ , కర్నూలుకు చెందిన ఫరూక్ , మహా న్యూస్ ప్రతినిధి అనిల్ , మాదాల గోపి సభ్యులుగా ఉన్నారు . ఇదే తరహాలో జిల్లాల నుంచి అడహక్ కమిటీగా ఏర్పాటుకు ఆయా జిల్లాలకు చెందిన నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఇటివల మరణించిన పాత్రికేయులకు, ఏపీజేఎఫ్ సభ్యులకు నాయకులకు రాష్ట్ర కమిటీ సంతాపము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జోగి నాయుడు , రాము , గాంధీ , కర్నూలు జిల్లాకు చెందిన , ఫరూక్ , దండా గోపి , విజయవాడకు చెందిన వసంత్ లతోపాటు అన్ని జిల్లాల అధ్యక్ష , ఏపీజేఎఫ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో విస్తృత తనిఖీలు



**తాడిపత్రి అక్టోబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )** తాడిపత్రి మండలంలో ఆర్టీఓ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మండల ప రిధి లో ని అనంతపురం– కడప ప్రధాన రహదారిపై మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు శనివారం తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ముఖ్యంగా వాహనాలలో పరిమితికి మించి ఎక్కించుకోరాదన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే చర్యలు తప్పవని సూచించారు.

# ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

● ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయి

● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యా



**నందిగామ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** క్రికెట్ క్రీడాకారులకు, అభిమానులకు దసరా శుభాకాంక్షలతో నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి నందిగామ ప్రీమియర్ లీగ్ (ఎన్.పి.ఎల్) క్రికెట్ టోర్నమెంట్ శనివారం నాడు ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి గుడివెనుక చందాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ మాట్లాడుతూ, ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని స్పష్టం చేసారు. టోర్నమెంట్ కు మొదటి బహుమతి రూ.25,116/-లు అందిస్తున్న అనుమోలు కిషోర్ రెండవ బహుమతి రూ. 16,116/-లు అందిస్తున్నయలమంచిలి సుధీర్ బాబు (వైయస్ బాబు), మూడవ బహుమతి రూ. 12,116/-లు అందిస్తున్న మండవ కృష్ణకుమారి శ్రీనివాసరావు నాల్గవ బహుమతి రూ. 9,116/-లు అందిస్తున్నశ్రీ వైష్ణవి కమ్యూనికేషన్స్ కు ప్రత్యేకంగా తంగిరాల సౌమ్య ధన్యవాదాలు తెలిపారు.కమిటీకి ట్రోఫీ మరియు డ్రస్ లను డాక్టర్ మహేంద్ర స్వర మరియు కె.ఎం.ఆర్ హాస్పటల్ వారు టోర్నమెంట్ కు బాల్స్ అందించిన బాలాజీ ఫంక్షన్ హాల్ నల్లాని ఆదినారాణ, యేరువ రామ్మోహన్ రెడ్డి అభినందలు ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ పార్టీ మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో హీల్ స్కూల్ బాలికలు



**ఆగిరిపల్లి,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** కబడ్డీ పోటీల్లో మండలంలోని తోటపల్లి లో గల హీల్ స్కూల్ బాలికల జట్టు హ్యాట్రిక్ విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ బి. సాయిబాబు తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ పాఠశాల లో జరిగిన సి.బి.ఎస్.ఈ. క్లస్టర్ సెవెన్ కబడ్డీ ఛాంపియన్ షిప్ ఫర్ గర్ల్స్ పోటీల్లో వరుసగా మూడవ సారి ప్రథమ స్థానం సాధించి హ్యాట్రిక్ ను సొంతం చేసుకున్నామని చెప్పారు. 96 పాఠశాలలు నుండి పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో అండర్ 14, అండర్ 17,అండర్ 18 విభాగాలలో పోటీలు నిర్వహించగా, అండర్ 17 విభాగంలో హీల్ స్కూల్ హ్యాట్రిక్ సాధించడంతో పాటు 9వ తరగతి విద్యార్థిని జె. కీర్తన బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచిందన్నారు. టోర్నమెంట్ విజేత కప్పు ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భముగా జరిగిన అభినందన కార్యక్రమం లో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, ఫెసిలిటీస్ డైరెక్టర్ టి. భాస్కర్, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు మిక్కిలినేని హరీష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు ఎస్. నాగరాజు, సి.హెచ్. దాసు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సివైఎఫ్ యువజన మహోత్సవాలు ప్రారంభం



**కాకినాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** సెల్ ఫోన్ పై నేటి యువతకు ప్రత్యేక అవగాహన కల్పించుటకు ఈ సంవత్సరం సివైఎఫ్ అంతర్జాతీయ యువజన మహోత్సవాలలో ప్రత్యేక నాటికలు రూపొందించామని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు తెలిపారు. ఈ సందర్భంగా మూర్తి రాజు మాట్లాడుతూ తెలియకే నేటి యువత విజ్ఞానం నేర్చుకోవాల్సిన సమయములో అజ్ఞానంలోకి వెళ్తున్నారని సెల్ ఫోన్ ద్వారా వారు చేసే వెకిలి వేషాలతో అవమానంలోనికి నెట్టి వేయబడుతున్నారని 60శాతం పైగా యువత సెల్ ఫోన్ వల్ల అంధకారం లోనికి వెళ్తున్నారని, చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే వారికి ప్రత్యేక అవగాహన కల్పించి వారి భవిష్యత్తు పునాది వేయడానికి నేటి నుంచి మూడు రోజుల పాటు కాకినాడ కుళాయి చెరువు ఫ్యాబిన్ కన్వెన్షన్ లో ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకూ " సెల్ టు హెల్" కార్యక్రమం జరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుండి యువత, దైవజనులు, రాజకీయ నాయకులు,ప్రభుత్వ అధికారులు, పాల్గొంటున్నారన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి అందరికీ ఉచిత ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాల్గొని దైవాశీస్సులు పొందాలని మూర్తి రాజు పిలుపు నిచ్చారు.

# బొమ్ములూరు లో భవానీ భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న పుట్టగుంట సతీష్ కుమార్





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర, విశాఖ, ఉభయగోదావరి జిల్లాల నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రికి వెళుతున్న భవానీ భక్తులకు వరసగా 15వ సంవత్సరం అన్నదాన కార్యక్రమం చేపట్టిన పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ , శనివారం బొమ్ములూరు లోని జాతీయ రహదారి ప్రక్కన తన ఫ్యాక్టరీ లో శనివారం శాస్త్రోక్తంగా పూజలు చేసి స్వయంగా పుట్టగుంట భక్తులకు ఆహారం వడ్డించి అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. గత 15 సంవత్సరాలు గా ఇప్పటివరకు సుమారు రెండున్నర లక్షల మందికి ఆహారం సమకూర్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పుట్టగుంట సతీష్ ను కొనియాడుతున్నారు.

# డిప్యూటీ సీఎం చెప్పినట్లు ఆంధ్రుల అన్నపూర్ణ అనంగానే గుర్తొచ్చే పేరు "డొక్కా సీతమ్మ" - జనసేన వీర మహిళ విజయ కుమారి



**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** విలువలతో కూడిన రాజకీయం, విలువలు కలిగిన వ్యక్తులను మనం ఎప్పుడూ గుర్తుపె ట్టుకోవాలని, వాళ్ళని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పటాన్ని తను పూర్తిగా తీసుకున్నట్లు జనసేన వీర మహిళ విజయ కుమారి తెలిపారు. అందులో భాగంగానే డొక్కా సీతమ్మ గారి చారిట్రబుల్ ట్రస్ట్ ను స్థాపించి స్థాపించినట్లు పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ లో పైపుల రోడ్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర అన్నపూర్ణాదేవి అవతారం రోజున డొక్కా సీతమ్మ గారి ట్రస్టు ఆధ్వర్యంలో 250 అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు విజయలక్ష్మి ,జ్యోతిశ్వరి , బేబీ రాణి తదితరులు సహకరించినట్లు విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా దర్బార్" ప్రజా వేదిక లో వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే





**కంచికచర్ల,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** గ్రామాలలో నెలకొన్న ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజా దర్బార్.. ప్రజా వేదిక ఎంతగానో దోహదపడు తుందని నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపుమేరకు నందిగామ నియోజక వర్గంలోని కంచికచర్ల మండల పరిధిలోని కంచికచర్ల పట్టణ పరిధిలో గల తెదేపా పార్టీ కార్యాలయంలో "ప్రజా దర్బార్" ప్రజా వేదిక కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తొలుత ప్రజల సమస్యలు తెలుసుకొని స్వయంగా ప్రజల నుంచి వినతలను స్వీకరించారు. వివిధ సమస్యలపై ఒంటరి మహిళ మంజూరు చేయాలని కంచికచర్ల పట్టణ ప్రణీత కాలనీ, ఇందిరా కాలనీ వాసులు రోడ్లు డ్రైనేజ్. సమస్యలపై పరిశీలించాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్టీఆర్ కాలనీ కూడా అభివృద్ధి చేయాలని శేషం ఆమోస్, జిల్లేపల్లి బుజ్జిబాబు ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేయడం అన్ని వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సౌమ్య వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర మంతట చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆయా శాఖల అధికారులు ఒకే వేదిక మీద ఉండి ప్రజల వినతులను స్వీకరించి ఆయా శాఖల వారిగా సమీక్షించి త్వరితి గతిన పరిష్కరించుకునేందుకు అన్ని చర్యలు చేపడతామని ఎమ్మెల్యే సౌమ్య తెలియజేశారు. అనంతరం దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన దుర్గ మాత పూజ కార్యక్రమం నందు పాల్గొని ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్యను సిఐ చవాన్ ఎస్ఐ రాజు శాల్వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖ అధికారులతో పాటు తెదేపా నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, గుత్త రత్నం, గుర్రం రామకృష్ణ తాడపనేని లక్ష్మణరావు, నన్నపనేని నరసింహారావు, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్, ఎమ్మెస్ ప్రసాద్ గూడవల్లి గణేష్, వేమకిషోర్, దాసరి రాము, పుల్లగూర బాబు, జిల్లా మైనారిటీ నాయకులు ఎండి అల్లిపాషా, షేక్ షబ్బీర్, వాసు బ్రె, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లనాగుల అరుణ, జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు, కొట్టారు దేవేంద్ర, కోపూరు ఫణి, బుడ్డి మల్లికార్జునరావు, బుడ్డి సూర్య ప్రకాష్, తోట మల్లికార్జునరావు, షేక్ మస్తాన్, పఠాన్ బాజీఖాన్, మండల ఎస్టి సెల్ నాయకులు బాణావత్ సైదులు, విజయవాడ ఎస్టీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి బాణవత్ సుధాకర్, షేక్ జానీ, నంబూరు దుర్గారావు, షేక్ మస్తాన్, నగరికంటి ఏసోబు, కొండూరు శరత్, చింతల చంద్రకళ, జంపన రాజేంద్రప్రసాద్, షేక్ ఇమ్రాన్, నాగవరపు జ్యోతి స్వామి, షేక్ రఫీ, మొక్కపాటి నరసింహారావు, గండేపల్లి రామకృష్ణ, ఓర్సు రాజేష్, వల్లేపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తూనే ఉంటా - కాగిత



**కృత్తివెన్ను,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందించిన విజ్ఞప్తులను స్వీకరించి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా తాను పెడన నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవడం జరిగిందని ప్రజల సమస్యలన్నిటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నానని... ఎమ్మెల్యేగాఅధికారంలో ఉన్న తాను ప్రజల విజ్ఞప్తులను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకుంటానని ప్రజా దర్బార్ నందు ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు మరియు మండల నాయుకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి - డి.సూర్యచంద్రరావు

● ఉన్నత విద్యాశాఖ రెగ్యులరేటర్, మానిటరింగ్ కమిషన్ సిఇఒ డాక్టర్ డి.సూర్యచంద్రరావు



**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** విద్యార్థులను ఉన్నత లక్ష్యాలతో ముందుండి నడిపించటం ద్వారా వారు భవిష్యత్తులో మరిన్ని రంగాల్లో రాణిస్తారని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ రెగ్యులరేటర్, మానిటరింగ్ కమిషన్ సిఇఒ డాక్టర్ డి.సూర్యచంద్ర రావు అన్నారు. విద్యార్థి వికాస వాహిని-కంకిపాడు ఆధ్వర్యంలో ఆదర్శ అధ్యాపక అవార్డులు-2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్ర మం విజయవాడ మహాత్మాగాంధీరోడ్డు (బందరు-రోడ్డు) లోని ఠాగూర్ గ్రంథాలయంలో శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్రరావు మాట్లాడుతూ దేశంలో భావిభారత పౌరులను అత్యున్నతులుగా తీర్చిదిద్దే అధ్యాపకులు సమాజ నిర్మాణంలో భాగస్వాములన్నారు. వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుగా మార్గదర్శులుగా నిలిచిన అధ్యాపకుల ను సత్కరించుకోవటం ఎంతో ముదావ హమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం బలోపేతానికి ఎంతో కృషిచేస్తున్నాయన్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు మంచి ఉత్తీర్ణతా ఫలితాలు తీసుకురావటానికి ఎంతో కృషిచేస్తున్నారని అభినందించా రు. ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షు లు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్‌లు మాట్లాడుతూ భాషలను కాపాడటంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. తెలుగుభాషను కాపాడేందుకు డిసెంబర్ 28,29 తేదీల్లో విజయవాడలోని కెబిఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభ లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల (1975) స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ మహాసభలు తెలుగుభాషే లక్ష్యంగా జరగనున్నాయన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులు, సాహితీ ప్రముఖులు పెద్దఎత్తున పాల్గంటారని తెలియజేశారు. పౌండర్ వి.కేశవరరావు, ఉపాధ్యక్షులు పాగోలు రాజు, సెక్రటరీ కె.లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి సుమ గుత్తికొండ, కోశాధికారి పి.చిదంబరం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎం. శ్రావణి తమ సందేశాలు ఇచ్చారు. విద్యార్థి వికాస వాహిని-కంకిపాడు ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పివిఆర్ సిద్ధార్థ బిఇడి కళాశాల ప్రిన్సిపల్ (కానూరు) డాక్టర్ శేషశ్రీ, జిఎన్ఆర్ఎంసిహెచ్ హెడ్మాస్టర్ (విద్యాధరపురం) కె.రవికుమార్, శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ లెక్చరర్ (విజయవాడ) యు.లక్ష్మణ సూరి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (విజయవాడ) హిందీ విభాగం అధిపతి సిహెచ్.రమేష్ బాబు, శ్రీరాం ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ (అజిత్‌సింగ్‌నగర్) తెలుగుపండిట్ డి.శ్రీనివాస్, జెడ్పీ గరల్స్ హైస్కూల్ (కొండపల్లి) తెలుగు పండితులు డి.నరసింహారావు, శారద రామకృష్ణ విద్యాలయం (గాంధీనగర్) హిందీపండిట్ ఎన్.సరస్వతి, ఎస్‌టివిఆర్ఎంసిహెచ్ఎస్ (దుర్గాపురం) ఎస్ఎ పిఎల్.అలివేలుమంగ, సివిఆర్‌జిఎంసిహెచ్ఎస్ (మాచవరం) ఎస్ఎ జువాలజీ విటిఆర్ నెహ్రూ తదితరులను అతిథులు ఘనంగా సత్కరించారు.

# రవాణా ఖర్చులతో కలిపిన వ్యయాన్ని చూపుతూ ఇసుక ధరలపై అసత్య ప్రచారం

● రాష్ట్ర గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

(మొదటిపేజీ తరువాయి)

తవ్వారు లేదా విక్రయించారు అనే దానిపై సరైన రికార్డు లేదన్నారు. పారదర్శకత లేకపోవడం వల్ల దుర్వినియోగం, అధిక ఖర్చులకు అవకాశం కల్పించారని, అది వినియోగదారులపై భారం మోపిందన్నారు. అధిక ఛార్జీల వసూలు, నిల్వ ఉంచడం, ఇతర అంశాలకు సంబంధించి జిల్లా టాస్క్‌ఫోర్స్‌లు బలోపేతం చేసామన్నారు. ప్రస్తుతం సిఎం అదేశాల మేరకు గనుల శాఖ వాస్తవ రసీదుని వినియోగదారులకు అందిస్తుందన్నారు. ఇది రవాణా ఖర్చులతో సహా వర్తించే అన్ని ఛార్జీల యొక్క ఖచ్చితమైన విచ్ఛిన్నతను చూపుతుందన్నారు. ప్రజలకు సాధ్యమైనంత తక్కువ ధరలకు ఇసుకను సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుందన్నారు.

# ఏపీలో ఈ నెల 14 నుంచి 'పల్లె పండుగ'



**విజయవాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. 'పల్లె పండుగ' పేరుతో ఈనెల 14 నుంచి 21 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇటీవల జరిగిన గ్రామసభల్లో ఆమోదం తీసుకున్న 19,500 రకాల పనులను దశలవారీగా పూర్తి చేయనుంది.

# పేదలకు నూతన వస్త్రాల పంపిణీ




**జి.కొండూరు,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** విజయదశమి ని పురస్కరించుకొని జి.కొండూరు మాజీ తెలుగు మహిళ అధ్యక్షురాలు,6వవార్డు మాజీ మెంబర్ పెదగమళ్ళ పద్మావతి వారి కుటుంబ సభ్యులు శనివారం పేదలకు చీరలను పంపిణీ చేశారు. రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా మాజీ కార్యదర్శి, జి. కొండూరు లక్ష్మీనరసింహ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కోదండ రామాలయం మాజీ చైర్మన్ పెదగమళ్ళ వెంకటేశ్వరరావు పేరుతో పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# భిక్షాందేహి మాతా అన్నపూర్ణేశ్వరీ..



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఉత్సవాలలో మూడో రోజైన శనివారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయ అర్చకులు మామిళ్ళపల్లి శివరామకృష్ణ శర్మ ఆద్వర్యంలో అమ్మవారికి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

# తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు





**విసన్నపేట,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల మారెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు దంపతులచే విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చనున్నట్లు మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు తెలిపారు.


# అన్నపూర్ణ దేవి గా దుర్గమ్మ తల్లి



**జగ్గయ్యపేట,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** పట్టణం లోని మార్కాండేయ బజారు లో వేంచేసి ఉన్న దుర్గమ్మ తల్లి మూడవ రోజు అయిన శనివారం అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం సమయాలలో పూజారి సాంబయ్య, గురు స్వామి రంగుల శ్రీను, మండపం కమిటీ సభ్యులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి. తీర్థప్రసాదాలు సేకరించారు.

# అమ్మ రూపం.. అపురూపం

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..














శ్రీ లలితాత్రిపురసుందరీ దేవి అలంకారం





**గుడివాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు శనివారం వైభవంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ చెందిన వేమవరం (గుడ్లవల్లేరు మ॥), బంటుమిల్లి రోడ్, జగన్నాధపురం (పాటిమీద), ఏడవ వార్డు (కొత్తపేట), వాసవీ చౌక్, పిన్నమనేని నగర్, పెద్ద వీధి, చిన ఎరుకపాడు (గుడివాడ రూరల్), కాకర్లవీధి తదితర ప్రాంతాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాల్లో కుంకుమార్చనలు, శ్రీచక్రార్చనలు, లలితా సహస్రనామాలు, శ్రీసూక్త పారాయణలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అమ్మవారికి నిర్వహించిన కుంకుమపూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పార్వతీ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా (శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం), శ్రీ ధైర్యలక్ష్మి అమ్మవారీగా (శ్రీ వెంకటేశ్వర స్వామి వారీ దేవస్థానం), శ్రీ వైష్ణవి దేవీగా (శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన ఉపాలయం), శ్రీ గాయత్రీ దేవిగా (శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానం) గా, శ్రీ కాశీ అన్నపూర్ణాదేవీగా (శ్రీ విజయదుర్గ అమ్మవారీ దేవస్థానం), శ్రీ అన్నపూర్ణా దేవిగా (శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారీ దేవస్థానం), శ్రీ అన్నపూర్ణ దేవిగా (శ్రీ నాగదుర్గ దేవి అలయం), శ్రీ మంగళ గౌరీ దేవిగా (వడ్డపోలమాంబ ఆలయం), శ్రీ గజలక్ష్మి దేవిగా (శ్రీ అష్టలక్ష్మి అమ్మవారీ దేవస్థానం) దర్శనమిచ్చిన అమ్మవారినీ అలంకరించి పూజలు చేశారు.

## నేడు గుడివాడలో భారీ "అన్న సమారాధన"



**గుడివాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారీ దేవస్థానము లో ఇటీవలే వార్షిక గణపతి నవరాత్రుల మహోత్సవములు ఘనంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో శాంతి నిమిత్తం ఈనెల ఆరో తేదీన దేవస్థానం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారీ అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారీ కృపకు పాత్రులు కావాల్సిందిగా మరియు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ దేవస్థానం కార్య నిర్వహాణాధికారి యార్లగడ్డ వాసు మరియు ఉత్సవ కమిటీ సాయన రాజేష్ లు కోరుతున్నారు. ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాముని కలిసి.. అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించవలిసిందిగా కోరారు. ఎమ్మెల్యే రాముని కలిసిన వారీలో సభ్యులు శలంకాయల లీలాకుమారి, లోయ వాసు, వికృతి పోతురాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, ఎరికపాటి సుశీల మరియు వీరమాచినేని శైలజ లు తదితరులు ఉన్నారు.

## రైతులు, ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- నూతనంగా విధుల్లో చేరిన విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే..



**గుడివాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలోనీ ప్రజలు మరియు రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విద్యుత్ శాఖలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన అధికారులతో ఏలూరు రోడ్డులోని ప్రజా వేదికలో ఎమ్మెల్యే రాము శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్.ఈ. సత్యానందం, డి.ఈ. జీబి.శ్రీనివాసరావు, ఏ.డీ. గోరంట్ల గోవిందరావు లతో.. ఎమ్మెల్యే రాము పలు అంశాలపై సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించడంలో.. సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని.. శాఖపరమైన సమస్యల పరిష్కారానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఇటీవల వరదల ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు లైన్లు, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లకు పూర్తిస్థాయి మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తేల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఏ శాఖలో ఉన్న ఉపేక్షించే ప్రసక్తి లేదని.. మనమందరం ప్రజలకి జవాబుదారులుగా పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. సమీక్షలో పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



కృష్ణాజిల్లా అవనిగడ్డ గ్రామంలో ఉన్న శ్రీ రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో శనివారం ప్రముఖ న్యాయవాది శ్రీ వల్లభనేని రామారావు -కృష్ణకుమారి దంపతులు అమ్మవారి అలంకరణ నిమిత్తం బంగారు హారం సుమారు 15 గ్రాముల విలువ సుమారు ఒక లక్ష ఇరవై వేలు రూపాయి విలువ గల హారం సమర్పించినారు. ఈ నేపథ్యంలో వారికి ఆలయ ఈ.వో. యార్లగడ్డ వాసు అమ్మవారి శేష వస్త్రాలతో దంపతులు ఘనంగా సత్కరించినారు.
-గుడివాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :

## రాష్ట్ర విశిష్ట విద్యా సేవా పురస్కారం అందుకున్న శ్రీ సిద్ధార్థ అధినేత



**విస్సన్నపేట,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసి ఇంగ్లీష్ మీడియం విద్యకు 35 ఏళ్ల నాడే తొలి బీజం వేసిన శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు రాష్ట్ర విశిష్ట విద్య సేవా పురస్కారాన్ని అందుకోవటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (అక్టోబర్ 5) సందర్భంగా ఆయన పురస్కారం పొందారు. దేశ విదేశాలలో ఎందరు ఎందరో ప్రొఫెసర్లు, సాఫ్ట్వేర్లు, డాక్టర్లు, ఇంజనీర్లుగా పలు రంగాలలో విశిష్టత కలిగిన నిష్ణాతునులు సేవలందిస్తున్నారని అంతేగాక ఒకే సంవత్సరంలో 10వ తరగతి చదివిన 18 మంది విద్యార్థులు అమెరికాలో 100 కిలోమీటర్ల సర్కిల్ లో ఇష్టంగా తమ ప్రతిభ పాటవాలతో కొనుగోలు చేసిన సొంత భవనాలలో ఉండటం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు. విస్సన్నపేట పరిసర ప్రాంతాలకు కేరళ టీచర్ల ద్వారా విద్యను బోధించేందుకు అంకురార్పణ చేసిన తొలి రికగ్నైజేడ్ విద్యాసంస్థ శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ కావడం అంతే కాకుండా కేజీ నుండి పీజీ వం-కు టెక్నికల్ నాట్ టెక్నికల్ ఫార్మసీ బిఈడి టిటిసి వంటి కోర్సులను విస్సన్నపేట తీసుకు వచ్చేందుకు తొలి విత్తనం నాటింది శ్రీ సిద్ధార్థ అధినేత బేడా మోహనరావు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పవచ్చు అని సర్వత్ర అనుకుంటున్నారు.రాష్ట్ర విశిష్ట విద్యా సేవా పురస్కారం పొందిన ఆయనను రాజకీయ నాయకులు విద్యాసంస్థల అధినేతలు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పలువురు వ్యాపారస్తులు అభినందించారు.

## ధనవంతు ,ఫణి కుమార్ కుటుంబ సభ్యులకు శాసన సభ్యురాలు పరామర్శ..



**వీరులపాడు, అక్టోబరు 5 (వార్తాప్రభ) :** వెల్లంకి గ్రామానికి చెందిన ధనవంతు, ఫణి కుమార్ శుక్రవారం నాడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈరోజు విషయం తెలిసి మధ్యాహ్నం నందిగామ పట్టణ మార్చురీ నందు వారి పార్థివ దేహాలను ఎన్డీఏ కూటమినేతలతో కలసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. వారి మృతికి తీవ్ర సంతాపం తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాముని బదిలీ పై వచ్చిన గుడివాడ డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన గుమ్మడి రత్నశ్రీ మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేరేందుకు అధికారులు ఎల్లవేళలా కృషి చేయాలనీ.. దానికి పూర్తి సహకారం తాను అందించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఆఫీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**మైలవరం,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గం లో రేషన్ బియ్యం మాఫియా పెట్రేగిపో తుంది.గుట్టు చప్పుడు కాకుండా ఇతర జిల్లాలకు టన్నులకొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారు.ఈ దందా అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుంది.లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు రావడం,మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ ఉండడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయ లుగా నడుస్తుంది.కొందరు ఇల్లిల్లూ తిరుగుతూ రైస్ ను సేకరిస్తుండగా, మరికొందరు డీలర్ల సహకారంతో యండియు వాహన దారులు నేరుగా రేషన్ దుకాణాల నుంచే దారి మళ్లిస్తుం డడం విస్తుగొలుపుతున్నది.అధికారులు దాడులు చేస్తున్నా, పూర్తి కట్టడిలో మాత్రం శాఖల మధ్య సమన్వయ లోపాన్ని కండ్లకుగడుతున్నది. జి.కొండూరు :అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి, అక్రమార్కులపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లాలో ని జి.కొండూరు గ్రామ శివారు 30వ జాతీయ రహదారి బైపాస్ వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసు కుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెవుటూరు గ్రామ శివారు బైపాస్ వద్ద రేషన్ బియ్యాన్ని శనివారం తెల్లవారుజామున డిసియం మినీ లారీ కి బొలెరో వ్యాను లో ఉన్న బియ్యం ను అక్రమంగా లోడు చేస్తుండగా సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి మినీ లారీ, వ్యాను లను పట్టుకున్నారు.వీటిలో సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.బియ్యం లోడు తో ఉన్న వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీసస్టేషన్‌కు తరలించారు. అనంతరం పిడి ఎస్ డి టి మాధవి లత కు సమాచారం ఇవ్వగా ఆమె స్థానిక వీఆర్వో తో కలసి రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నారు.రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై 6ఎ కేసు నమోదు చేయనున్నట్లు మాధవి లత వెల్లడించారు.

## దేవస్థాన అన్నదాన వితరణ నిమిత్తం.. రు. 1,02,100/- లు అందజేత..

- విరాళాదాతలను ప్రత్యేకంగా అభినందించిన ఈ.వో. గోపాలరావు..



**గుడివాడ,అక్టోబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం భక్తుల సహాయ సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించబడే అన్నదాన కార్యక్రమమునకు గుడివాడ పట్టణ ప్రముఖులు, అంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపిఏ) రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ -సీతామహాలక్ష్మి దంపతుల కుమారుడు చి॥ బాల సాయి సుబ్రహ్మణ్యం 1,02,100/- (అక్షరాలా ఒక లక్ష రెండు వేల ఒక వంద రూపాయల) హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ చెక్కును ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు కి శుక్రవారం అందజేశారు. అనంతరం విరాళాదాతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. శ్రీ స్వామి వారి శేష వస్త్రం మరియు స్వామివారి ప్రతిమ మరియు ప్రసాదములు అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.వో. గోపాలరావు మాట్లాడుతూ శ్రీ స్వామివారి దేవస్థానం నందు తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు అన్నదాన వితరణ చేయు నిమిత్తం దాతల యొక్క సహాయ సహకారములు గొప్పవి అని విరాళదాతలను ప్రత్యేకంగా అభినందించారు. సదరు సొమ్మును శ్రీ స్వామి వారి దేవస్థానం యొక్క అకౌంట్ పేరున ఫిక్స్ డిపాజిట్ చేయబడునని ఈ.వో. తెలియజేసారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188